## విద్యాభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం కృషి




వివరాలు మెయిన్‌లో...

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

శనివారం | 28 జూన్, 2025 | పేజీలు : 08

# ప్రజా రవాణాకు ప్రభుత్వం పెద్దపీట

### రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి/మలహర్ రావు:** ప్రజా రవాణాకు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని రాష్ట్ర ఐటీ, ఇండస్ట్రియల్ శాఖ మంత్రి వర్జిల్లా శ్రీధర్ బాబు అన్నారు. క్రవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మలహర్ మండలం కిషన్ రావు పల్లి నుండి భూపాలపల్లి వన్ ఇంక్లైన్ వరకు 4.70 కోట్లతో నిర్మిస్తున్న రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన, తాడిచర్ల లో 16 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన చిల్డర్న్ పార్కును ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రహదారి నిర్మాణం వల్ల తాడిచర్ల, మల్లారం, తాండ్ల గ్రామాలతో పాటు మంథని నుండి జిల్లా కేంద్రానికి వెళ్ళడానికి 23 కిలోమీటర్ల దూరం తగ్గుతుందని ఆయన స్పష్టం చేశారు. రహదారి నిర్మాణానికి అటవీ అనుమతులు రావడం చాలా కష్టంతో కూడుకున్నప్పటికి ప్రభుత్వ చొరవ, విశేష కృషి చేసి రహదారి నిర్మాణానికి అన్ని అనుమతులు మంజూరు చేపించినట్లు తెలిపారు. ఈ హదారిని నిర్మాణం వల్ల మండల ప్రజలు జిల్లా కేంద్రానికి వెళ్లడానికి దూరం తగ్గుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రజలు భూపాలపల్లి జిల్లా కేంద్రానికి వెళ్లడానికి చాలా దూరం తగ్గుతుందని ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. నిర్ణీత సమయంలోగా రహదారి నిర్మాణం పూర్తి చేయనున్నట్లు ఆయన తెలిపారు. తాడిచర్ల డేంజర్ జోన్ కు సంబంధించి భూసేకరణ చేయనున్నట్లు రాష్ట్ర పముఖ్యమంత్రి ప్రకటించారని ఈ సందర్భంగా ఆయన ధన్యవాదాలు తెలిపారు. పార్కు నిర్మాణం వల్ల చిన్నారులు ఆడుకోవటానికి అలాగే వ్యాయామానికి కూడా ఉపయోగపడుతుందని అన్ని మండల కేంద్రాల్లో పార్కులు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అంగన్వాడీ, గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణ పనులు పూర్తిస్థాయిలో నిర్మాణం చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, జియా అధికారులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

**ప్రయివేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు**

పైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చి దిద్దుతామని,దసరా,సంక్రాంతి సెలవుల్లో విద్యార్థులకు హైదరాబాద్,ఢిల్లీ లాంటి నగరాలకు తీసుకెళ్లే కార్యక్రమాన్ని చేపడతామని రాష్ట్ర ఐటి పరిశ్రమ శాఖా మంత్రిదుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోని జడ్పిహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన లైబ్రరీని ప్రారంభించారు.అనంతరం ఐదు మండలాల ప్రాథమిక పాఠశాలలకు సిఎస్ఆర్ నిధుల ద్వారా విద్యార్థులకు మాడ్యూల్ డెస్క్ బెంచీలను పంపిణీ చేసారు. అనంతరం పాఠశాలలకు కావలసిన మౌళిక వసతులను అడిగి తెలుసుకున్నారుఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ,సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్,జిల్లా విద్యాధికారి రాజెందర్,పాఠవాల ప్రధానోపాద్యాయులు,ఉపాద్యాయులు పాల్గొన్నారు.

# సాంబశివరెడ్డి సేవలు మరువలేనివి

### మంత్రి సీతక్క



**ప్రజాపక్షం/మంగపేట:** కాంగ్రెస్ నాయకులు నాసిరెడ్డి సాంబశివరెడ్డి సేవలు మరువలేనివని రాష్ట్ర పంచాయతీరాజ్ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క అన్నారు శుక్రవారం మండలంలోని అకినేపల్లి మల్లారం గ్రామంలో వివేకా ఎఫ్పిఓ వికాస్ అగ్రి ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహించిన ఉచిత వరి విత్తనాల పంపిణీ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై విత్తన కిట్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, ప్రభుత్వాలు ఎంత చేసినా స్వచ్ఛంద సంస్థలు రైతు ఉత్పత్తిదారుల సహకారం సమాజానికి అవసరమని సీతక్క అన్నారు. మేలైన విత్తనాలు వాడి రైతులు అధిక దిగుబడి సాదించాలని ఆకాంక్షించారు గత దశాబ్ద కాలంగా వ్యవసాయ రంగంలో విశేష సేవలు చేస్తున్న నాసిరెడ్డి సాంబశివరెడ్డి పచ్చిపులుసు నరేష్ సేవలను మంత్రి కొనియాడారు. నాసిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి గ్రామంలో వైకుంఠధామం నిర్మాణానికి ఇరువై లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించగా మంత్రి సీతక్క శాలువాతో సన్మానించి అభినందించారు మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్ మాట్లాడుతూ మారుమూల గ్రామంలో పెద్ద విత్తన పంపిణీ కార్యక్రమం చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజలు భారీ ఎత్తున ఉత్సాహంతో పాల్గొన్నారు. మహిళలు భారీగా హాజరయ్యారు.

**వరాలు ప్రకటించిన మంత్రి సీతక్క**

కార్యక్రమం విజయవంతం కావడంతో ఖుషి అయిన సీతక్క జిల్లాకి చిట్ట చివరన ఉన్న అకినేపల్లి మల్లారం గ్రామానికి ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం పశువుల ఆసుపత్రి యాభై పక్క ఇందిరమ్మ ఇండ్లు గ్రామంలో సిమెంటు రోడ్లు పాఠశాల అభివృద్ధి నిర్మానాలకి నిధులు మంజూరు చేస్తానని ప్రజల హర్షద్వానాల మధ్య హామీ ఇచ్చారు. పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించిన మంత్రి సీతక్క, అకినేపల్లి మల్లారం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గులు పోసే కార్యక్రమంలో పాల్గొన్నారు గ్రామంలో ఎస్సీ సబ్ ప్లాన్ లో నిర్మించిన మూడు నూతన సిసి రోడ్లను ప్రారంభించారు ప్రాథమికోన్నత పాఠశాలలో జన్డియర్ ట్రాక్టర్ కంపెనీ వారు మంజూరు చేసిన మినరల్ వాటర్ ప్లాంటును ప్రారంభించారు? అకినేపల్లి మల్లారం నుండి ఎస్టీ కాలనీ రోడ్డులో రూ రెండు కోట్ల పది లక్షల వ్యయంతో నిర్మించిన వంతెనను ప్రారంభించారు. ఆయా కార్యక్రమాల్లో అజయ్ కుమార్, డిఈ నరేష్, ఏఈ నితీష్, బద్రునాయక్,ఆమని రవి చందర్, అశోక్ బ్లాక్ వెంకన్న జయరామిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టిపల్లి వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు నాసిరెడ్డి నాగిరెడ్డి, వెంగళ బుచ్చిరెడ్డి, పచ్చ శేషగిరిరావు, గంట రామారావు, అయ్యోరి యానయ్య, బాలకృష్ణ, మోయునుద్దీన్, చెట్టిపల్లి రాజు, రవి, సాంబశివరావు, తదితరులు పాల్గొన్నారు.

### గజ్వేల్ నియోజక వర్గానికి

# 3 వేల ఇండ్లు మంజూరి

**ప్రజాపక్షం/గజ్వేల్:** ప్రజాహితం కోరుతూ అర్హులైన ప్రతి పేదకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరి చేస్తున్నట్లు డిసిసి అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం గజ్వేల్ మున్సిపల్ పరిధిలోని 2, 13వ వార్డులలో లబ్ధిదారులతో కలిసి ఇండ్ల నిర్మాణాలు ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. నియోజక వర్గానికి 3 వేల ఇండ్లు మంజూరు కాగా, ఇప్పటికే అర్హులైన 2938 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాలు అందజేసినట్లు తెలిపారు. అవసరమైన పక్షంలో మరిన్ని ఇండ్లు మంజూరీకి సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా ఉన్నట్లు స్పష్టం చేశారు. ముఖ్యంగా ప్రజాపాలనతో ప్రభుత్వ పథకాలను పేదల చెంతకు చేర్చుతుండగా, వారిలో ఆనందం చూస్తున్నట్లు చెప్పారు. అయితే గతంలో దివంగత ప్రధాని ఇందిరమ్మ పేదలకు ఇండ్లను అందించి వారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోగా, పేద, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని రైతు భరోసా పథకం కింద కేవలం తొమ్మిది రోజుల్లో రూ 9 వేల కోట్లు రైతుల ఖాతాలలో వేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ డిఈ శ్రీనివాస్, ఏఎంసి వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, మున్సిపల్ కమిషనర్ బాలకృష్ణ, పట్టణ పార్టీ అధ్యక్ష కార్యదర్శులు మొనగారి రాజు, రాములు గౌడ్, సీనియర్ నాయకులు రేగొండ గౌడ్, పురుషోత్తం, కొండల్ రెడ్డి, మల్లారెడ్డి, సమీర్, లక్ష్మారెడ్డి, అజహార్, సురేష్, శేఖర్, ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# పిఆర్‌టియు జిల్లా కార్యదర్శికి ఘనంగా సన్మానం

**ప్రజాపక్షం / నల్లబెల్లి :** పిఆర్‌టియు టిఎస్ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నకిరెడ్డి మహేంధర్ ఏకగ్రీవంగా ఎన్నిక కావడంతో నల్లబెల్లి మండల శాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు ఘనంగా సన్మానం చేశారు . నల్లబెల్లి మండల కేంద్రంలోని మండల పరిషత్తు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో ఉపాధ్యాయులు భారీగా తరలి వచ్చారు . గత కొన్ని సంవత్సరాలుగా నకిరెడ్డి మహేంధర్ పిఆర్‌టియు మండల శాఖ అధ్యక్షుడుగా పని చేసి తన సేవలను గుర్తించిన జిల్లా బాద్యులు జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించారు . మండల అధ్యక్ష స్థానం ఖాళీ కావడంతో మండల అధ్యక్షునిగా ఊడుత రాజేంధర్ ,ప్రదాన కార్యదర్శిగా బానోతు కృష్ణలను ఉపాధ్యాయులు ఏకిగ్రీవంగా ఎన్నుకున్నారు . ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గోన్నా జిల్లా అధ్యక్షులు ఈదునూరి రవీంధర్‌రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో ముందుండి పరిష్కారించే సంఘం పిఆర్‌టియునే గుర్తు చేశారు . సంఘాల నాయకులు సభ్యులకు వచ్చే సమస్యలను పరిష్కారించుటలో బాద్యులు ముందుండి పోరాటం చేయ్యాలని తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక సభ్యత్వం కలిగిన సంఘమన్నారు . ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా అధ్యక్షులు మందల తిరుపతిరెడ్డి ,ప్రదాన కార్యదర్శి పలిత శ్రీహరి ,వరంగల్ పూర్వపు జిల్లా మహమ్మద్ గఫర్ ,ఉపాధ్యాయు సంఘాల బాద్యులు పురం బద్రినాథ్ ,చిట్టిరెడ్డి తిరుపతిరెడ్డి ,కందగట్ల నాగరాజ్ ,కర్ణకంటి రాంమూర్తి , ,జి.సదానందం తదితరులు పాల్గోన్నారు .



## సర్క్యులర్ జారీ.. విధులలో చేరని కార్యదర్శులు..!

**ప్రజాపక్షం/ చెన్నారావుపేట :** మండల పంచాయతీ అధికారుల నిర్లక్ష్యమే.. జిల్లా పంచాయతీరాజ్ శాఖ అధికారుల చులకన ఏమో గాని జిల్లా కలెక్టర్ సర్క్యులర్ జారీ చేసి పది రోజులు గడిచిన నేటికీ కార్యదర్శులు విధులలో చేరకపోవడంతో పలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. వరంగల్ జిల్లా చెన్నారావు పేట మండలంలో ముప్పై గ్రామ పంచాయితీలు ఉన్నాయి. ఇందులో ఎనిమిది గ్రామపంచాయతీలలో ఇన్చార్జిల పాలన కొనసాగుతుంది. అయితే ప్రధానంగా ఇటీవల నర్సంపేట మున్సిపాలిటీలో మహేశ్వరం, మగ్దుంపురం, రాములు నాయక్ తండ గ్రామాలను విలీనం చేశారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న కె అశోక్ కుమార్, షేక్ రహీం పాషా,మధు ముగ్గురు కార్యదర్శులను జల్లి, అమి నాబాద్, కంది గడ్డ తండల గ్రామ పంచాయతీలకు జూన్ 18 జిల్లా కలెక్టర్ సర్క్యులర్ కార్యదర్శులను విధులలో చేరాలని జారీచేసిన నేటికీ చేరకపోవడంతో అధికారుల బదిలీలు పంచాయతీరాజ్ శాఖ లో ఇష్ట రాజ్యాంగ మారిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి . మండలానికి అధికారులు రావడానికి ఇష్టం లేకనా..? మరో మండలానికి పోవడానికి పైరవీలు కొనసాగిస్తున్నారా లేక రాజకీయ పార్టీల నాయకుల ఒత్తిడిలకు భరించలేమంటూ జంకుతున్నారేమో అని పలువురు చెప్తున్నారు. ఇప్పటికైనా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఖాళీగా ఉన్న గ్రామపంచాయతీలలో కార్యదర్శులను నియమించి ప్రజల సమస్యలను పరిష్కారం అయ్యేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు

## విష్ణుబట్ల సూర్యనారాయణ వర్ధంతి

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** హనుమకొండ శ్రీ షిరిడి సాయి సేవా సమాజ్ సాయి బాబా మందిర ప్రధమ వ్యవస్థాపక చైర్మన్ దివంగత విష్ణుభట్ల సూర్యనారాయణ పంతులు 30వ వర్ధంతి (పుణ్యతిథి) సాయిబాబా మందిరంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సాయి మందిర చైర్మన్ మతుకుమల్లి హర గోపాల్, ధర్మకర్తలు నిమ్మల శ్రీనివాస్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేయగా పూజారి కిషోర్ శర్మ ఆలయ సిబ్బంది రాజు, సాయి తదితరులు ఘనంగా నివాళులు అర్పించి వారు చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ సూర్యనారాయణ పంతులు భౌతికంగా లేనప్పటికీ ఆత్మ నిరంతరం శాశ్వతానంద స్థితిలో ఉండి బాబా భక్తులను ఆశీర్వదిస్తుందని, వారి ఆశీస్సులతో సాయిబాబా మందిరం దినదిన ప్రవర్తమానం చెందుతూ దేదీప్యమానంగా భక్తులను ఆకర్షిస్తుందని అన్నారు.

## ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీల ఎంపిక

**ప్రజాపక్షం/నెక్కొండ:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం లోని అలంకానిపేట అప్పలరావుపేట గ్రామాలలో ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీలను మండల ఎంఆర్పీఎస్ అధ్యక్షుడు ఈదునుని వెంకన్న, మండల ప్రధాన కార్యదర్శి కొమ్ము కార్తీక్ ల ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సందర్భంగా ఈదునూరి వెంకన్న కొమ్ము కార్తీక్ మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ఎన్నిక పూర్తి చేసి జులై 31న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకుని అన్ని గ్రామాలలో ఎమ్మార్పీఎస్ జెండాలు ఎగరవేయాలని వారు పిలుపునిచ్చారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ చేసిన పోరాటాలను, సాధించే విజయాలను, ప్రజలకు వివరించాల్సిన అవసరం గ్రామ శాఖలపై ఉందని వారు గుర్తు చేశారు. అప్పలరావుపేట గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శులుగా జిల్లా వెంకన్న, కొయ్యల సతీష్ లు అలాగే అలంకాని పేట గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శులుగా కొమ్ము కరుణాకర్, గడ్డం వెంకన్న లు ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో అలంకాని పేట గ్రామ మాజీ సర్పంచ్ ఇడంపాకం ప్రకాశం, వీరు బిక్షపతి, తాళ్ల శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



## భద్రకాళి ఆలయంలో ఘనంగా రెండో రోజు శాకాంబరి ఉత్సవాలు

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్ :** వరంగల్ మహానగరం లోని చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానంలో శాకంభరీ నవరాత్ర మహోత్సవములు రెండవ రోజుకు చేరుకున్నాయి. ఉదయం 0400లకు నిత్యాహ్నికం నిర్వహించిన పిమ్మట దీక్షా హెమం జరిపి చతుస్థానార్చన పూర్తిచేసిన అనంతరం తిథిమండల దేవతాయజనంలో భాగంగా అమ్మవారి షడ్చేరాలలో జ్ఞానశక్తిని కాళీ క్రమాన్ని అనుసరించి కపాలినీ మాతగాను క్రియాశక్తిని షోడశీ క్రమాన్ని అనుసరించి భగమాలినీ మాతగాను అలంకరించి పూజారాధనలు జరిపారు. ఈ రోజు శుక్రవారం కూడా కావడంతో భక్తులు వేలాదిగా అమ్మవారి దర్శనానికి వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చారు. వచ్చిన భక్తులకు ఉదయం, సాయంత్రం పూజానంతరం ప్రసాద వితరణ జరుపబడింది. ఈ రోజు ఆలయాన్ని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి సందర్శించారు. ఆలయానికి విచ్చేసిన ఎం.ఎల్.ఏ రాజేందర్ రెడ్డి కి ఆలయ చైర్మన్ డా శివసుబ్రహ్మణ్యం, ధర్మకర్తలు తానుపునూరి వీరన్న, గాదె శ్రవణ్ కుమార్ రెడ్డి, ఓరుగంటి పూర్ణచందర్, తొగరు క్రాంతి, బింగి సతీష్, మోతుకూరి మయూరి రామేశ్వర్ రావు, గాండ్ల స్రవంతి, నార్ల సుగుణ, పాలడుగు ఆంజనేయులు, జారతి వెంకటేశ్వర్లు, అనంతుల శ్రీనివాస్ రావు, ఈ.ఓ శేషుభారతి, ప్రధానార్చకులు భద్రకాళి శేషు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. పూజానంతరం ఎం.ఎల్.ఏ కి, ప్రముఖ తెలుగు చిత్ర నటులు శ్రీ కొణిదెల నాగబాబు, సతీమణి పద్మజ కి మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేషవస్త్రములు బహూకరించి ప్రసాదములు అందజేశారు.



## సమ్మెలో ట్రాన్స్‌పోర్ట్ డ్రైవర్లు పాల్గోనాలి

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్ :** జూలై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో ఆటో అండ్ ట్రాలీ ట్రాన్స్పోర్ట్ డ్రైవర్స్ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని సిఐటియు వరంగల్ జిల్లా జిల్లా కార్యదర్శి పిలుపునిచ్చారు. శుక్రవారం వరంగల్ లోని ఆటో యూనియన్ అడ్డా సమీపంలో తెలంగాణ ఆటో ట్రాలీ యూనియన్ డ్రైవర్స్ అసోసియేషన్ సిఐటియు ఆధ్వర్యంలో జూలై 9 సమ్మె కరపత్రాలు బుక్లెట్లు ఆవిష్కరించడం జరిగింది. అనంతరం జరిగిన సమావేశానికి యూనియన్ అధ్యక్షులు ఎండి.మహబూబ్ పాషా అధ్యక్షత వహించగా జిల్లా కార్యదర్శి అరూరి కుమార్ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ, ఆటో ట్రాలీ డ్రైవర్స్ పై కఠిన షరతులు విధిస్తూ 10 సంవత్సరాలు జైలు శిక్ష ఏడు లక్షల జరిమానా ట్రాన్స్పోర్ట్ డ్రైవర్లకు కఠినంగా శిక్ష విధించే భారత న్యాయ సంహిత సెక్షన్ 106 (1) (2) నీ రద్దు చేయాలని డిమాండ్ చేశారు, డ్రైవర్ల లైసెన్సులు వాహన రిజిస్ట్రేషన్ లకు సైతం నూతన మోటార్ వాహన చట్టం 2019 ప్రకారం ప్రైవేటు ఏజెన్సీలకు ఇస్తారని అధిక ఫైన్ లు వేస్తారని డ్రైవర్లకు నష్టం చేసే ఈ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ చట్టం ఆటో నాలుగు లేబర్ కోడ్లు రద్దు అయ్యేంతవరకు జరగబోయే పోరాటాలకు పెద్ద ఎత్తున కార్మికులు డ్రైవర్ల అందరూ సిద్ధం గా ఉండాలని జూలై 9 సమ్మెలో అన్ని రంగాల కార్మిక కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు గున్నాల ప్రభాకర్, నాగపూరీ వెంకటేశ్వర్లు, ఆటో డ్రైవర్లు ఎస్కే దస్తగిరి, ఎంఏ సలాం, ఎండి.మాషూఫ్, ఎస్డి యాకూబ్ పాషా, యండి గగర్, ఎండి.ఏక్బాల్ తదితరులు పాల్గొన్నారు.



## బాలాజీ టెక్నో స్కూల్లో ఎంఎస్ఎంఇ- డే

**ప్రజాపక్షం/ నర్సంపేట :** మండలంలోని లక్నేపల్లి లోని బాలాజీ టెక్నో స్కూల్లో ఎన్‌సిసి పదవ బెటాలియన్ సూచనల మేరకు ఎంఎస్ఎంఈ డే 2025 ఉద్యమి భారత్ కార్యక్రమం బాలాజీ టెక్నో స్కూల్ ఎన్‌సిసి థర్డ్ ఆఫీసర్ ఎండి రియాజుద్దీన్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా బాలాజీ టెక్నో స్కూల్ ప్రిన్సిపాల్ రాజేందర్ ప్రసాద్ మాట్లాడుతూ భారత ఆర్థిక వ్యవస్థలో ఎంఎస్ఎంఈ పాత్ర ఎంతో ప్రాముఖ్యమని ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక అని, ప్రభుత్వాలు సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు చేయూత ఇవ్వడం ద్వారా ఉపాధి అవకాశాలు పెరిగి ద్రవ్యోల్బణం తగ్గి ఆర్థికంగా ఎదుగుతారని ,ఆత్మనిర్భర్ భారత లక్ష్యానికి దోహదపడతాయని ,ఈ రంగాన్ని మరింత బలంగా పోటీ తత్వంతో భవిష్యత్తుకు సిద్ధంగా ఉండేలా దృష్టి సారించాలని కోరారు. ప్రతి విద్యార్థి మేక్ ఇన్ ఇండియా, స్టార్టప్ ఇండియాలో భాగస్వామ్యులు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేష్, రవీందర్ రెడ్డి, రామ్మూర్తి, రాజేష్, లక్ష్మణ్, ఎన్‌సిసి క్యాడెట్లు తదితరులు పాల్గొన్నారు.

## సార్వత్రిక సమ్మెలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలి

**ప్రజాపక్షం/ వరంగల్ ప్రతినిధి:** జూలై 9న సార్వత్రిక సమ్మెలో ఆటో, ట్రాలీ, ట్రాన్స్‌ఫోర్ట్స్, డ్రైవర్స్‌లు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి అరూరి కుమార్ అన్నారు. శుక్రవారం వరంగల్ లోని ఆటో యూనియన్ అడ్డా సమీపంలో తెలంగాణ ఆటో ట్రాలీ యూనియన్, డ్రైవర్స్ అసోసియేషన్, సిఐటియు ఆధ్వర్యంలో జూలై 9 సమ్మె కరపత్రాలు ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సమావేశానికి యూనియన్ అధ్యక్షులు ఎండి మహబూబ్ పాషా అధ్యక్షత వహించగా జిల్లా కార్యదర్శి అరూరి కుమార్ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ జూలై 9న దేశవ్యాప్త సమ్మెలో ఆటో డ్రైవర్లు ట్రాన్స్‌ఫోర్స్ రంగం డ్రైవర్లు పూర్తిగా ఆటోలను బంద్ చేసి సమ్మెలో పాల్గొని పెద్ద ఎత్తున జయప్రదం చేయాలని కోరారు. కేంద్రంలో నరేంద్ర మోదీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి కార్పొరేట్ అనుకూల విధానాలు అమలు చేస్తున్నారన్నారు. అలాగే 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చి మోదీ కార్మిక వ్యతిరేక విధానాలు అమలు చేస్తున్నాడని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటి సభ్యులు గున్నాల ప్రభాకర్, నాగపూరి వెంకటేశ్వర్లు, ఆటో డ్రైవర్లు ఎస్‌కే దస్తగిరి, ఎంఏ సలాం, ఎండి మాషూఫ్, ఎస్‌డి యాకూబ్ పా, ఎండి గగర్, ఎండి ఏక్బాల్ తదితరులు పాల్గొన్నారు.

## టిటిపిఓసి- 2025 లో పాల్గొన్న ప్రెప్ఇన్స్టా

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్ :** విద్యా వ్యవస్థ మరియు పరిశ్రమల మధ్య అనుసంధానానికి వ్యూహాత్మక దిశ భారతదేశంలోని ప్రముఖ ప్లేస్‌మెంట్ ప్రిపరేషన్ మరియు నైపుణ్యాభివృద్ధి వేదిక అయిన ప్రెప్ఇన్స్టా, జూన్ 6 మరియు 7 తేదీల్లో షాద్నగర్‌లోని పద్మజా పామ్ గ్రూవ్ రిసార్ట్‌లో జరిగిన కెరీర్ నెక్సస్ 2025 లో హాజరైనది. ఈ కార్యక్రమాన్ని తెలంగాణ ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్స్ కన్సోర్షియం (టిటిపిఓసి) ఏర్పాటు చేసింది. రెండు రోజుల పాటు సాగిన ఈ సదస్సు విద్యా సంస్థలు మరియు కార్పొరేట్ నియామకదారుల మధ్య సహకారాన్ని బలోపేతం చేయడానికి ప్రధాన వేదికగా నిలిచింది. దేశవ్యాప్తంగా వందలాది మంది టీపీఓలు, హెచ్ ఆర్ అధిపతులు, ఎడ్టెక్ నేతలు మరియు పాలసీ మేకర్లు పాల్గొని, క్యాంపస్ ప్లేస్‌మెంట్లు మరియు నైపుణ్యాభివృద్ధి భవిష్యత్తును పునర్నిర్వచించాలనే లక్ష్యంతో చర్చించారు. ఈ చర్చల కేంద్రబిందువుగా, విద్యా శిక్షణ మరియు పరిశ్రమ అవసరాల మధ్య పెరుగుతున్న అంతరాన్ని పరిగణించడమే జరిగింది. ప్రెప్ఇన్స్టా సీనియర్ డైరెక్టర్ మనీష్ అగర్వాల్ మాట్లాడుతూ, భారతదేశంలో ప్లేస్‌మెంట్ లాండ్‌స్కేప్ వేగంగా మారుతోంది. 2025 ప్లేస్‌మెంట్ సీజన్ కోసం వ్యూహాత్మక భాగస్వామ్యాలను అన్వేషించమని ఆహ్వానిస్తోంది. ప్రెప్ఇన్స్టా రూపొందించిన బి2బి సాస్ ప్లాట్‌ఫారమ్ cఆప్టిమస్e ఇప్పటికే 250కి పైగా విద్యాసంస్థలకు మద్దతు ఇస్తోంది. ఇందులో 200కి పైగా ఇండస్ట్రీఅలైన్డ్ కోర్సులు ఉన్న ప్రైమ్ సబ్‌స్క్రిప్షన్ ఉంది. ఇందులో జనరేటివ్ ఏఐ, మెషీన్ లెర్నింగ్, క్లౌడ్ కంప్యూటింగ్, సైబర్ సెక్యూరిటీ, డేటా సైన్స్ వంటి హైడిమాండ్ రంగాలలో శిక్షణ అందించబడుతుంది. ప్రెప్ఇన్స్టా అభ్యసనాన్ని ఉపాధికి అనుసంధానం చేసే లక్ష్యంతో ముందుకెళ్తోంది. నైపుణ్యాధారిత, ఉపాధిసిద్ధమైన భారత్ కోసం మద్దతుగా నిలుస్తోందని తెలిపారు.

# రవి మృతికి సంతాపం తెలిపిన జర్నలిస్ట్ యూనియన్ నాయకులు



**ప్రజాపక్షం/చిట్యాల:** కామ్రేడ్ గాజర్ల రవి అలియాస్ గణేష్ అలియాస్ ఉదయ్ మృతి సమాజానికి తీరని లోటని భూపాలపల్లి ఐజేయు జిల్లా అధ్యక్ష,కార్యదర్శి లు క్యాతం సతీష్ కుమార్ , సామంతుల శ్యామ్ లు అన్నారు. వెలిశాల గ్రామంలో శుక్రవారం మావోయిస్టు గాజర్ల రవి చిత్రపటానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ నెల 18న జరిగిన ఎన్కౌంటర్ లో మావోయిస్టు పార్టీ అగ్రనేత, కేంద్ర కమిటీ సభ్యులు, ఏఓబి కార్యదర్శి గాజర్ల రవి అలియాస్ గణేష్ అలియాస్ ఉదయ్ తో పాటు మరో ఇద్దరు మావోయిస్టులు మృతి చెందిన సంఘటన తెలిసిందే. కాగా వెలిశాల గ్రామానికి చెందిన మావోయిస్టు అగ్రనేత గాజర్ల రవి గత 35 సంవత్సరాల క్రితం ఉద్యమంలో చేరి పీడిత ప్రజల విముక్తి కోసం నిరంతరం పోరాటం చేసిన అమరుడు గాజర్ల రవి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐజేయు జిల్లా నాయకులు, చిట్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కాట్రేవుల ఐలన్న, ఐజేయు మూడు మండలాల కన్వీనర్ పుల్ల రవితేజ, జర్నలిస్టులు కట్కూరి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# కాకతీయ హై స్కూల్ విద్యార్థి నిఖిల్‌కు ఘన సన్మానం



**ప్రజాపక్షం/చిట్యాల:** మండల కేంద్రం లోని కాకతీయ హైస్కూల్లో చదివి స్టేట్లో ఉత్తమ ర్యాంకులు సాధించిన కాకతీయ పాఠశాల విద్యార్థి నిఖిల్ కు ఘన సన్మానం చేయడం జరిగిందని పాఠశాల కరస్పాండెంట్ ఎండి రాజ్ మహమ్మద్ తెలిపారు. ఇటీవల వెలువడిన టిజీ సెట్ పాలిటెక్నిక్ 2025 ఎంట్రన్స్ టెస్ట్ లో సివిల్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ లో స్టేట్ ఫస్ట్ ర్యాంక్ , ఇంటిగ్రేటెడ్ స్టేట్ 9వ ర్యాంక్ సాధించి జేఎన్టీయూ హైదరాబాదులో సివిల్ ఇంజనీరింగ్ లో సీటు సంపాదించిన మండల కేంద్రంలోని కాకతీయ హై స్కూల్ పూర్వ విద్యార్థి గోల్కొండ నిఖిల్ కౌశిక్ ను పాఠశాల అధ్యాపక బృందం శుక్రవారం శాలువతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.పాఠశాల కరస్పాండెంట్ మహమ్మద్ రాజ్ మహమ్మద్ మాట్లాడుతూ చిన్నప్పటినుండి నిఖిల్ కౌశిక్ చదువులో చురుకుగా ఉండేవాడు కష్టపడి చదవడం వల్ల ఈరోజు తల్లిదండ్రులకు పాఠశాలకు మా మండలానికి పేరు తీసుకొచ్చి హైదరాబాదులోని జేఎన్టీయూలో సివిల్ ఇంజనీరింగ్ లో సీటు పొందినందుకు సంతోషిస్తునమన్నారు. నిఖిల్ ను సన్మానించడం జరిగిందని, ఇంకా మా పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులు దేశ విదేశాలలో సాఫ్ట్వేర్లుగా, ప్రభుత్వ ఉద్యోగులుగా సేవ చేస్తూ సమాజానికి, పాఠశాలకు, తల్లిదండ్రులకు పేరు తెస్తున్నందుకు చాలా సంతోషంగా ఉన్నదని తెలిపారు. విద్యార్థులు కష్టపడి చదివి నిఖిల్ కౌశిక్ ను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో ప్రజల మద్దతు బిఆర్ఎస్‌కే




**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి:** త్వరలో జరగబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రజా వ్యతిరేక విధానాలు కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తుందని, ప్రజల మద్దతు బిఆర్ఎస్‌కే ఉందని, కాంగ్రెస్‌ను ఓడించి బిఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టాలని బిఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడు కాకుల మర్రి లక్ష్మణ్‌బాబు పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో రైతులు, కార్మికులు, విద్యార్థులు, మహిళలు అన్ని వర్గాల ప్రజలు సంక్షేమ పథకాలు అందక ఇబ్బంది పడుతున్నారని బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్‌బాబు మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీకి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడం అనివార్యమని అన్నారు. అందుకే బిఆర్ఎస్ శ్రేణులు ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఇప్పటికే కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలు, 6 గ్యారంటీలు అమలు చేయడంలో విఫలమై ప్రజలలో చులకన అయ్యిందని ఎన్నికల అనంతరం గ్యారంటీగా రైతు భరోసా ఎత్తివేస్తారని జోస్యం చెప్పారు. ప్రజలలో కెసిఆర్ పట్ల, బిఆర్ఎస్ పార్టీ పట్ల ఆదరణ పెరిగిందని ఈ అవకాశాన్ని అందిపుచ్చుకొని ఎన్నికలలో పోరాడాలని అన్నారు. ఎన్నికలలో నాయకులు, కార్యకర్తలు ఏ విధంగా వ్యవహరించి ప్రజలకు చేరువ కావాల్సిన వ్యూహాలను కార్యకర్తలకు వివరించారు. ప్రభుత్వ మెడలు వంచి హామీలు అమలు చేయాలంటే బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు.

# ఎంఆర్‌పిఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి



**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి:** జులై 7వ తేదీన ఎంఆర్‌పిఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలని ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ములుగు జిల్లా ఇన్‌చార్జి చాతాళ్ళ రమేష్, ఎంఎస్‌పి ములుగు జిల్లా అధ్యక్షులు మడిపల్లి శ్యాంబాబులు పిలుపునిచ్చారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మల్లంపల్లి గ్రామంలో మంద అరుణ్ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ముఖ్య అతిథులుగా రమేష్, శ్యాంబాబులు పాల్గొని మాట్లాడుతూ ఎంఆర్‌పిఎస్ ఉద్యమం ఆవిర్భవించిన తర్వాత మంద కృష్ణ తన పేరు పక్కన మాదిగ అని చేర్చుకున్న తర్వాత మాదిగ సమాజానికి ఎనలేని ధైర్యం కలిగిందని, ఆ ధైర్యంతోనే మాదిగలంతా తమ పేరు పక్కన కులం పేరు చేర్చుకొని ఆత్మ గౌరవాన్ని చాటుకున్నారని అన్నారు. రాజ్యాంగంలో పొందుపరిచిన ఎస్‌సి రిజర్వేషన్లు జనాభా ప్రాతిపదికన అందకపోవడం వల్లనే మాదిగలు అన్ని రంగాల్లో వెనుకబడి పోయారన్నారు. కనుక జనాభా ప్రాతిపదికన ఎస్‌సి రిజర్వేషన్లు వర్గీకరించాలని మందకృష్ణ మాదిగ నేతృత్వంలో ముప్పై ఏళ్లు రాజీ లేని పోరాటం సాగిందని అన్నారు. ఆ పోరాట ఫలితంగానే నేడు తెలంగాణ రాష్ట్రంలో వర్గీకరణ చట్టం అమలులోకి వచ్చిందని, దాని ద్వారా మాదిగలకు 9 శాతం రిజర్వేషన్లు దక్కాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ మండల నాయకులు కాకి సతీష్, నాయకులు ఎంపెల్లి బద్రి, రొట్టె రవి మాదిగ, కందుగుల కరుణాకర్, రాజు, మంద కుమార్, నరేందర్, సదయ్య, మంద రాజు, మంద చిన్న కొమురయ్య, నవీన్, రమేష్, విష్ణు , ఐలయ్య, దుర్గయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సమాజం సన్మార్గంలో నడిపించేది ఉపాధ్యాయుడే



**ప్రజాపక్షం/మహబూబాబాద్ ప్రతినిధి:** సమాజాన్ని సన్మార్గంలో నడిపించడంలో ఉపాధ్యాయుడి పాత్ర కీలకమని తెలంగాణ శాసనసభ డిప్యూటి స్పీకర్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచంద్రునాయక్ అన్నారు. పిఆర్‌టియు టిఎస్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు, ఎన్నికల క్రమశిక్షణ కమిటి చైర్మన్ సంకా బద్రినారాయణ పదవీ విరమణ మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని బాలాజీ గార్డెన్‌లో శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ రాంచంద్రునాయక్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యార్థికి తల్లిదండ్రులు మొదటి దైవం అయితే తరువాత దైవం ఉపాధ్యాయుడేనని మాతృ దేవోభవ, పితృ దేవాభవ అని అందుకే అంటారని ఆయన అన్నారు. గురువుకు ఎప్పటికీ గుండెల్లో స్థానం ఉంటుందని, ఎన్ని సంవత్సరాలైనా గుర్తుండిపోయేది గురువేనని అన్నారు. తాను ప్రతి సంవత్సరం తనకు పాఠాలు చెప్పిన గురువులను కలుసుకుంటానని తెలిపారు. ఇంకా ప్రభుత్వం మరో మూడు సంవత్సరాలు వయో పరిమితి పెంచితే తాను ఇంకా విద్యాశాఖకు సేవలు చేయాలనే దృక్పథంతో ఉన్నారని, ఈలోగానే పదవీ విరమణ చేసే పరిస్థితి వచ్చిందని, బద్రినారాయణ పిఆర్‌టియు టిఎస్ సంఘానికి అందించిన సేవలు మరువలేనివని, తన విశ్రాంత జీవితాన్ని పిల్లలతో సంతోసంగా గడిపేలా ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని శ్రీపాల్‌రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చందర్‌రెడ్డి, జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ ఏ.రవీందర్ రెడ్డి, ఒకర్‌నాయక్, సతీష్‌రెడ్డి, సుజాత, జిల్లాల పిఆర్‌టియు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యం కోసం కొంత సమయం శారీరక శ్రమ తప్పనిసరి



**ప్రజాపక్షం/మహబూబాబాద్ ప్రతినిధి:** ప్రతి వ్యక్తి ఆరోగ్యం కోసం కొంత సమయం శారీరక శ్రమ చేయడం తప్పనిసరి అని మహబూబాబాద్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ వీరన్న అన్నారు. మహబూబాబాద్ ప్రభుత్వజూనియర్ బాలుర కళాశాల ఆవరణలో వాకర్స్ కాఫీక్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మినీ జిమ్‌లో రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్ వంగ రామన్న బహూకరించిన సైక్లింగ్ డాక్టర్ వీరన్న, రాజా డ్రెస్సెస్ అధినేత మాలె హేమాచందర్‌రావు బహూకరించిన వెయిట్ లిఫ్టింగ్‌ను మున్సిపల్ అధికారి తండ సత్యానారాయణ, మినీ ప్యార్‌లాల్‌బార్‌ను మున్సిపల్ శానిటరీ ఇన్స్‌పెక్టర్ కరుణాకర్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ వీరన్న మాట్లాడుతూ మారుతున్న కాలమాన పరిస్థితుల్లో ఆహారపు అలవాట్లతో పాటు శారీరక శ్రమ చాలా అవసరమని దానితోనే అనేక రోగాలను నయం చేసుకోవచ్చని తెలిపారు. ప్రతి రోజు ఉదయం వాకింగ్‌కు వచ్చే వారికోసంఎంతో శ్రమకోర్చి జిమ్ ఐటెమ్స్ ఏర్పాటుచేసిన దాతలను ఈ సందర్భంగా ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ కాఫీక్లబ్ సభ్యులు మాలె కాశీనాథ్, ఆకుల రాజు, ముల్లంగి మోహన్‌రెడ్డి, భువనగిరి గంగాధర్, చిదిరాల శరత్‌కుమార్, కొల్లూరు రవి, ఎర్రబెల్లి దేవేందర్‌రావు, నరెడ్ల రమేష్, శ్రీరాం రమేష్, ఆల్టెక్ రమేష, ఆరీఫ్, నవీబ్, చీకటి చంద్రయ్య, మొగిలి ప్రసాద్‌రెడ్డి, ఆర్.యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# బాలికల సంరక్షణలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** బాలికల సంరక్షణలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న అన్నారు. శుక్రవారం నెల్లుట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కేజీబీవీ, మోడల్ స్కూల్, సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల, అర్బన్ రెసిడెన్సియల్ పాఠశాల ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న రెండు రోజుల శిక్షణ కార్యక్రమానికి డిఈఓ ముఖ్యఅతిధిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ భశిష్యత్తును నిర్ణయించే స్థాయికి ఆడ పల్లిలు ఎదగాలని,వారిని తీర్చి దిద్దే బాధ్యత కూడా ఉపాధ్యాయులదే అన్నారు. పాఠశాలల్లో చదువుతో పాటు మానవతా విలువలు కూడా నేర్పించాలని, మైనర్ పిల్లలకు వ్యక్తిగత శుభ్రత శరీర పెరుగుదలలో మార్పులు, దాని పర్యవసనాల గురించి వివరించారు. పేరెంట్ టీచర్స్ సమావేశాలు నిర్వయించేటప్పుడు వ్యక్తిగత విషయాలను చర్చించాలనాఇ్నరు. బాల్య వివాహాలను నిరోధించాలని, లైంగిక దాడి బాధితులకు ప్రభుత్వం కల్పించే సదుపాయాలను తెలియజేయాలన్నారు. సైబర్ ట్రాఫికింగ్ అనేది చాలా వేగంగా వ్యాప్తి చెందుతున్న ఒక నేరపూరిత చర్య అని ముబైల్ అనేది నిత్య జీవితంలో బాగం అయ్యిందన్నారు. సెల్ వాడడం ద్వారా వచ్చే లాభనష్టాలను వివరించారు. సోషల్ మీడియా ద్వారా జరుగుతున్న నిజమైన వార్తలను వివరించి దానినుండి బయటపడేలా మోటివేషన్ చేయాలన్నారు. జీసీడీఓ గౌసియాబేగం మాట్లాడుతూ పిల్లలు ఏదైనా ప్రమాదం ఉందని గమనిస్తే వెంటనే 1098,100,181,1930 ట్రోల్‌ఫ్రీ నెంబర్‌కు కాల్ చేయాలన్నారు. ఉపాధ్యాయులకు బాలికలకు ప్రతి వారం ఒక కొత్త విషయంపై అవగాహన కల్పించాలన్నారు. లఘు చిత్రాల ద్వారా పవర్ పాయింట్ ప్రజెంటేషన్, గ్రూప్ డిస్కషన్ ద్వారా వివరించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఏఎంఓ శ్రీనివాస్, స్టేట్ కోఆర్డినేటర్ సురేష్‌కుమార్, కోఆర్డినేటర్ రాము పాధ్యాయులు పాల్గొన్నారు.

సప్లమెంటరీ ఫలితాల్లో జనగామ మొదటి స్థానం

ఇటీవల జరిగిన పదవ తరగతి అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలలో జనగామ జిల్లా మొదటి స్థానంలో నిలిచిందని డిఇఓ భోజన్న తెలిపారు. 48 మంది బాలురు, 27 మంది బాలకలు పరీక్షలు వ్రాయగా వంద శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. పదవ తరగతి రెగ్యులర్ పరీక్షల్లో జనగామ జిల్లా రాష్ట్రంలోనే మూడవ స్థానంలో నిలవగా సప్లమెంటరీలో మొదటి స్థానంలో నిలిచిందన్నాను. ఈ విజయాల వెనుక స్ఫూర్తిగా నిలిచిన కలెక్టర్, ఆ దిశగా కృషి చేసిన ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు.

**సిపిఎం ఆధ్వర్యంలో**

సిపిఎం ఆధ్వర్యంలో ఆకుల పెంటయ్య 12వ వర్ధంతి నిర్వయించారు. గ్రేన్ మార్కెట్ వద్ద ఉన్న పెంటయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంతో పాటు కార్మిక ఉద్యమమంలో ఆకుల పెంటయ్య తనదైన పాత్ర పోషించాడన్నారు. షాప్స్ అంగ్ హమాలీ యూనియన్ ఏర్పాటులో ఆయన పాత్ర ఎనలేనిదని, అమరజీవి ఆకుల పెంటయ్య ఆశయాల సాధన కోసం కార్మిక ఉద్యమాలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జనగామ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్, ఆకుల పెంటయ్య కుమారుడు ఆకుల శ్రీనివాస్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి, సీనియర్ నాయకులు ఎండి దస్తగిరి, చందునాయక్, అజారుద్దీన్, మీట్యానాయక్, బాల్నె వెంకటమల్లయ్య, కళ్యాణం లింగం, దాసగోపి సుమ, కచ్చగళ్ల వెంకటేష్, ఎండి మైబెల్లి తదితరులు పాల్గొన్నారు.

# ఐజెయు 3మడలాల కన్వీనర్‌గా పుల్లరవి

**ప్రజాపక్షం/చిట్యాల:** టియుడబ్ల్యూజే ఐజేయు యూనియన్ మూడు మండలాల కన్వీనర్ గా ఆర్బి న్యూస్ చిట్యాల రిపోర్టర్ పుల్ల రవితేజ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. చిట్యాల ప్రెస్ క్లబ్ లో శుక్రవారం తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ టియుడబ్ల్యూజె ఐజెయు చిట్యాల, మొగుళ్ళపల్లి మూడు మండలాల కన్వీనర్గా చిట్యాల ఆర్బి న్యూస్ రిపోర్టర్ పుల్ల రవితేజను నియమించినట్లు జయశంకర్ భూపాలపల్లి ఐజేయు జిల్లా అధ్యక్షుడు క్యాతం సతీష్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి సామంతల శ్యామ్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ యూనియన్ అభివృద్ధి కోసం గత కొన్ని సంవత్సరాల నుండి చురుకైన పాత్ర పోషిస్తూ ప్రతి కార్యక్రమానికి ముందు వరుసలో నిలిచిన పుల్ల రవితేజను నియమించమని జర్నలిస్టుల సమస్యల కోసం కృషి చేయాలన్నారు. ఎన్నికైన రవితేజ ను ప్రెస్ క్లబ్ లో అభినందించారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజేఐజేయు జిల్లా నాయకులు, చిట్యాల ప్రెస్ క్లబ్ మండల అధ్యక్షుడు కాట్రేవుల ఐలన్న, ప్రెస్ క్లబ్ నాయకులు కట్కూరి శ్రీనివాస్, బుర్ర రమేష్, గుర్రపు రాజమౌళి, సరిగోమ్ముల రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు అండగా ఉంటా

**ప్రజాపక్షం/రాయపర్తి:** బాధిత కుటుంబాలకు అండగా ఉంటానని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. మండలంలోని కోలన్‌పల్లి గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తోట నర్సింగం, ప్యాక్స్ డైరక్టర్ తోట యోగనందం, తోట రాధమ్మ, కొండూరు గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు రామారపు సామేలు, రాములు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా మృతుల చిత్రపటాలకు దయాకర్‌రావు నివాళులు అర్పించి బాధిత కుటుంబాలను పరామర్శించారు. అనంతరం కొండూరు బీఆర్‌ఎస్ పార్టీ యూత్ నాయకులు ప్రశాంత్ ఇటీవల రోడ్డు ప్రమదంలో గాయపడి చికిత్స తీసుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా ఆయనను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నర్సింహనాయక్, మాజీ ఎంపీపీ అనిమిరెడ్డి, నాయకులు మధు, శ్రీనివాస్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, రాంచందర్, యాదగిరిరెడ్డి, పాల్గొన్నారు.

## వనభోజనాలలో పాల్గొన్న వెలమ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు

**ప్రజాపక్షం/ఖానాపూర్:** మండలంలోని ధర్మరావుపేట వెలమ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గ్రామ దేవతలకు మొక్కులు చెల్లించి గ్రామ ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆరోగ్యంగా పాడిపంటలతో కలకాలం వర్థిల్లాలని సమయానికి వానలు పడి పంటలు బాగా పండాలని మొక్కులు చెల్లించి వనభోజనాల కార్యక్రమానికి శుక్రవారం వెలమలు వెళ్ళారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వరంగల్ ఉమ్మడి జిల్లా వెలమ సంక్షేమ సంఘం అధ్యక్షులు నడిపెల్లి వెంకటేశ్వర్‌రావు ముఖ్య అతిథిగా పాల్గొని రామాలయం, శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ధర్మరావుపేట వెలమ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సన్మానం చేశారు. అనంతరం 65 మంది సభ్యులు సభ్యత్వం నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు తక్కళ్ళపల్లి రవీందర్ రావు, ఈసి మెంబర్ గండ్ర గోపాల్‌రావు, గ్రామ అధ్యక్షులు నడిపెల్లి రాజేశ్వర్ రావు, కమిటీ కార్యదర్శి అడ్డూరు మోహన్‌రావు, ఉపాధ్యక్షులు కొలుగోరి రవీందరావు, సభ్యులు కత్తల వెంకటేశ్వరరావు, ఆరెల్లి రామచంద్రరావు, పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ సమస్యలపై వినతి పత్రం

**ప్రజాపక్షం/గూడూరు:** ఉపాధ్యాయ సమస్యలపై టీఎస్‌టీ డబ్ల్యూటీయు మహబూబాబాద్ జిల్లా శాఖ వినతి పత్రాప్పి డిడి టిడబ్ల్యూ ఏటూరునాగారం కు శుక్రవారం అందజేయడం జరిగింది. ఈసందర్బంగా నాయకలు పలు సమస్యలను ప్రస్తావిస్తూ గిరిజన సంక్షేమ శాఖ పరిధిలో నడుస్తున్న ఏపిఎస్ జిపిఎస్ స్కూల్ స్కావెంజర్లపను నియమించాలని కోరడం జరిగింది. అదేవిధంగా జిల్లా లోని జిపిఎస్ పాఠశాలలకు మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా పాఠశాలలకు కాంపౌండ్ వాల మంజూరు చేయాలని జిపిఎస్ స్కూల్స్ విద్యార్తులకు నోట్బుక్స్ స్పోర్ట్స్ యూనిఫామ్ షూసాక్స్ స్టేషనరీ కిట్ స్కూల్ బ్యాగ్స్ వాటర్ బాటిల్స్ అందించాలని సూచించారు. కారుణ్య నియామకల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్తులకు వారి అర్హతలను బట్టి త్వరితగతిన నియామక పత్రాలు ఇవ్వాలని అన్నారు. ఆశ్రమ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న గిరిజన విద్యార్థులకు అదనంగా రెండు జతల స్కూల్ యూనిఫామ్ అందించాలని కోరారు. ఈకార్యక్రమంలో టిఎస్‌టి డబ్ల్యూటి యు మహబూబాబాద్ జిల్లా అధ్యక్ష ప్రధానకార్యశర్శి శంకర్ నాయక్ సమ్మయ్య స్వామి హరినాయక్ తదితరులు పోల్గోన్నారు.

## మోదీ పాలనలో పౌర హక్కులకు ప్రమాదం




**ప్రజాపక్షం/ వరంగల్ ప్రతినిధి:** పౌర హక్కుల పరిరక్షణలో ఓంకార్ పాత్ర ఎనలేనిది మోదీ పాలనలో పౌర హక్కులకు ప్రమాదమని, రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి పౌరుడు పూనుకోవాలి ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్, సిపిఐ జిల్లా కార్యదర్శి మేకల రవి, సిపిఎం జిల్లా నాయకురాలు నలిగంటి రత్నమాల, న్యూ డెమోక్రసీ గ్రేటర్ కార్యదర్శి రాచర్ల బాలరాజు, లిబరేషన్ జిల్లా కార్యదర్శి అక్కనపెల్లి యాదగిరి, న్యూ డెమోక్రసీ జిల్లా నాయకుడు నున్న అప్పారావు, రైతు సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు సోమిడి శ్రీనివాస్, ప్రజా సంఘాల నాయకులు సోమ రామమూర్తి, కేడల ప్రసాద్, ఫుడ్ అడ్వైజరీ కమిటీ మాజీ సభ్యులు బానోతు సంగులాల్ లు పిలుపునిచ్చారు. ఎంసిపిఐ(యు) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అమరజీవి మద్ది కాయల ఓంకార్ శతజయంతి వార్షికోత్సవాల్లో భాగంగా పౌర హక్కుల పరిరక్షణ ఓంకార్ పాత్ర అనే అంశంపై వామపక్ష కమ్యూనిస్టు సామాజిక ప్రజా సంఘాల బాధ్యులతో రౌండ్ టేండ్ సమావేశాన్ని వరంగల్ అండర్ బ్రిడ్జి ప్రాంతంలోని ఓంకార్ భవన్ లో నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంసిపిఐ(యు) జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్, రాష్ట్ర కమిటీ సభ్యులు కుసుంబా బాబురావు, నగర కార్యదర్శి సుంచు జగదీశ్వర్, అసంఘటిత కార్మిక సంఘాల నాయకులు నలిగంటి చంద్రమౌళి, ప్రజాసంఘాల నాయకులు ఓదెల రాజన్న, అనిత, ఎండి ఇస్మాయిల్, ఐతం నగేష్, మైదం సంజీవ్, ఎండి సలీం, ఎగ్గని మల్లికార్జున్, మాలి ప్రభాకర్, అప్పన్నపూరి నర్సయ్య, నలివెల రవి, పరిమళ గోవర్ధన్, రాజు పాల్గొన్నారు.

## బాలల సంరక్షణ కేంద్రాలను తనిఖీ



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** జిల్లాలోని ప్రభుత్వ,పలు స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బాలల సంరక్షణ కేంద్రాలను (చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్స్) శుక్రవారం అదనపు కలెక్టర్ ఏ వెంకట్ రెడ్డి తనిఖీ చేశారు.అదనపు కలెక్టర్ తో జిల్లా ఇన్స్పెక్షన్ కమిటీ సభ్యులతో కలిసి ఫాతిమానగర్ లోని డివైన్ మెర్సీ, హన్మకొండలోని ప్రభుత్వ బాలసదనం, స్పందన మానసిక దివ్యాంగుల కేంద్రాలను పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ నిబంధనల మేరకు కనీస ప్రమాణాలు పాటించాలని, ముఖ్యంగా భవనాలకు సంబంధించిన సౌండ్నెస్, ఫిట్నెస్ సర్టిఫికెట్ లను సంబంధిత ఆధికారులనుండి తీసుకోవాలని, అలా పాటించని సంస్థలకు నోటీస్ లు ఇచ్చి తగిన గడువు లోగా పూర్తిచేయుటకు సంబంధిత కమిటీ, అధికారులు చర్యలు తీసుకొని, నివేదికలు సమర్పించాలని అన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, శానిటేషన్ సర్టిఫికెట్, వాటర్ ప్యూరిఫికేశన్ సర్టిఫికెట్ తీసుకోవాలని సూచించారు, ఈ సందర్భంగా డార్మెటరీ, వాష్ రూమ్స్, డైనింగ్ హాల్, పరిసరాలను పరిశీలించారు, రికార్డులను, పిల్లలకు అందిస్తున్న ఆరోగ్య సేవలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఛైర్పర్సన్ అన్నమనేని అనిల్ చందర్ రావు, సభ్యుడు సందసాని రాజేంద్ర ప్రసాద్, ఇన్చార్జి డిసిపిఓ ఎస్ ప్రవీణ్ కుమార్, ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎం మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేయాలి



**ప్రజాపక్షం/ఆత్మకూరు :** ప్రభుత్వం మేనిఫెస్టోలో విడుదల చేసిన సంక్షేమ పథకాలను పేద ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా పేదలకు అందే విధంగా అమలు చేయాలని ఆత్మకూర్ తహసిల్దార్ కు మెమోరాండం ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా గ్రామీణ పేద సంఘం నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పేద ప్రజలకు చేరడం లేదని అన్నారు. ఇట్టి సంక్షేమ పథకాలు పేద ప్రజలకు అందనిచో ఉద్యమిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ఉమ్మడి జిల్లా గ్రామీణ పేద సంఘం అధ్యక్షులు పొన్నాల సమ్మయ్య, ఓపిడిఆర్ ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ అధ్యక్షులు కామ్రేడ్ మార్క వెంకటయ్య, ఉమ్మడి వరంగల్ జిల్లా గ్రామీణ పేద సంఘం కార్యదర్శి కామ్రేడ్ మొగిలిచర్ల వీరస్వామి, భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ సిరివెళ్లి రాజయ్య హనుమకొండ జిల్లా నాయకులు కోటేశ్వర్ పాల్గొన్నారు.

## సీనియర్ జర్నలిస్ట్ ఆడెపు మహేందర్ మృతి బాధాకరం



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** హన్స్ ఇండియా ఇంగ్లీష్ పత్రిక వరంగల్ బ్యూరో చీఫ్ ఆడెపు మహేందర్ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న గురువారం రాత్రి గుండె పోటుతో మృతిచెందటం బాధాకరం అని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) నాయకులు తెలిపారు. మొన్నటికి మొన్న ఈనాడు వరంగల్ బ్యూరో చీఫ్ దత్తురెడ్డి అకాలమరణం మరువక ముందే మరో సీనియర్ జర్నలిస్టు హన్స్ ఇండియా వరంగల్ బ్యూరో చీఫ్ ఆడెపు మహేందర్ (55) గురువారం రాత్రి గుండె పోటుతో మృతి చెందటం తోటి జర్నలిస్టులను శోకసంద్రంలో ముంచిందని, ఆడెపు మహేందర్ మృతికి ప్రగాఢ సంతాపం ప్రకటిస్తున్నదని వారు తెలిపారు. గత కొంత కాలంగా ఆయన అనారోగ్యంతో బాధపడుతున్న ఆడెపు మహేందర్ హన్స్ ఇండియా దిన పత్రికలో గత పదిహేను సంవత్సరాలు గా ఉమ్మడి వరంగల్ బ్యూరో చీఫ్ గా కొనసాగుతూ తనదైన శైలిలో అనేక పరిశోధనాత్మక కథనాలు రాశారని, హైదరాబాద్, ఖమ్మం జిల్లాలో జర్నలిస్ట్ గా పని చేశారని వారు గుర్తు చేశారు. ఆయన మృతికి టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర ఉపాధ్యక్షులు గాడిపెల్లి మధు, రాష్ట్ర హౌసింగ్,వెల్ఫేర్ కన్వీనర్ వల్లాల వెంకట రమణ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి. వేణుమాధవ్,కంకనాల సంతోష్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గడ్డం రాజిరెడ్డి, తోట సుధాకర్, గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్ష,కార్యదర్శులు వేముల నాగరాజు,బొల్లారపు సదయ్య సంతాపం వ్యక్తం చేశారు. మహేందర్ కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

## నూతన వాహనాన్ని ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు

**ప్రజాపక్షం/కాళేశ్వరం:** మహదేవపూర్ మండల కేంద్రం పర్యటనలో భాగంగా శుక్రవారం రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు కాళేశ్వరం గ్రామానికి చెందిన మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు లేతకరి రాజబాపుకు చెందిన నూతన కారును ప్రారంభించారు. అనంతరం మంత్రి కాసేపు నూతన వాహనాన్ని నడిపి రాజుబాపుకు శుభాకాంక్షలు తెలిపారు.

## ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిని కలిసిన క్రెడాయ్ నూతన కార్యవర్గం

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** హనుమకొండ జిల్లాలో రియల్ ఎస్టేట్ అభివృద్ధికి కృషి చేస్తున్న ప్రముఖ సంస్థల సమాఖ్య క్రెడాయ్ (క్రెడాయి) నూతన కార్యవర్గ సభ్యులు శుక్రవారం వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డిని బాలసముద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు. ఇటీవల జరిగిన క్రెడాయ్ వరంగల్ చాప్టర్ ఎన్నికల్లో పదవుల్లోకి వచ్చిన నూతన ప్రతినిధులను ఎమ్మెల్యే హృదయపూర్వకంగా అభినందిస్తూ, భవిష్యత్తులో వారి పాలనతో రియల్ ఎస్టేట్ రంగం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ “నగరాభివృద్ధిలో నిర్మాణ రంగం కీలక పాత్ర పోషిస్తోంది. భవన నిర్మాణంలో నాణ్యతతో పాటు పారదర్శకత అనివార్యం. ప్రైవేట్ రంగ సంస్థలు ప్రజల అవసరాలను అర్థం చేసుకుని, ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా, మౌలిక సదుపాయాల సమన్వయంతో అభివృద్ధికి తోడ్పడాలి,” అని సూచించారు. అంతేగాక, భవన అనుమతుల ప్రాసెస్ వేగవంతం, మున్సిపల్ మౌలిక వసతుల మెరుగుదల, ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ వంటి అంశాలలో క్రెడాయ్ ప్రభుత్వం మధ్య మేలైన సమన్వయం అవసరం అని అభిప్రాయపడ్డారు.ఈ సమావేశంలో క్రెడాయి ఛైర్మన్ అరబెల్లి తిరుపతి రెడ్డి,అధ్యక్షులు నాయిని అమరేందర్ రెడ్డి,ప్రెసిడెంట్ ఎలెక్ట్ కంది శ్రీనివాస్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి శాకమూరి అమర్,ఉపాధ్యక్షులు మందల రవీందర్ రెడ్డి,లెక్కల రజనీకాంత్ రెడ్డి,జాయింట్ సెక్రటరీలు ఎ. కొండా రెడ్డి,ఆలేటి నాగరాజు, కార్యవర్గ సభ్యులు రిషిన్ రెడ్డి నూకల,రమేష్ బాబు రామంచ,వెంకటేశ్వర్లు టి,ఏకసాయి కుమార్ చింత, శ్రీనివాస్ నల్లూరి తదితరులు పాల్గొన్నారు.

## గ్రోమోర్ సేవలు సద్వినియోగం చేసుకోవాలి

**ప్రజాపక్షం / వేలేరు :** గ్రోమోర్ కేంద్రం ద్వారా రైతులకు మెరుగైన సేవలు అందించాలని వేలేరు మండల వ్యవసాయశాఖ అధికారి కవిత అన్నారు. హనుమకొండ జిల్లా వేలేరు మండలకేంద్రంలో శుక్రవారం నూతన గ్రోమోర్ కేంద్రాన్ని ప్రారంబించారు. ఈసంధర్భంగా కవిత మాట్లాడుతూ గ్రోమోర్ కేంద్రం సేవలను మండల రైతులు సకాలంలో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రోమోర్ ప్రథినిధులు మాట్లాడుతూ రైతులకు గ్రోమోర్ కంపణీ ద్వారా నాణ్యమైన ఎరువులు, విత్తనాలను అందిస్తామని ఈసదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎఇఒ రాజశేఖర్, గ్రోమోర్ కంపణీ ఏరియా మేనేజర్ శరత్‌బాబు, ధర్మసాగర్ మేనేజర్ రాజిరెడ్డి,వేలేరు మేనేజర్ రజనీకుమర్, వేలేరు గ్రామమాజీసర్పంచ్ కాయిత మాధవరెడ్డి, కాంగ్రేస్‌పార్టీ నాయకుడు జుర్రు సంపత్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు

**ప్రజాపక్షం/కొడకండ్ల:** అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు అందించడం జరుగుతుందని కాంగ్రెస్ నాయకులు అన్నారు. శుక్రవారం నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఝాన్సిరాజేందర్‌రెడ్డి ఆదేశానుసారం మండలంలోని పాకాల గ్రామంలో లబ్దిదారులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం లబ్దిదారులు శోభ, రమ, కొమరమ్మ, కలమ్మ, భవాని, రజిత, కస్తూరి ఇండ్లకు వారు భూమి పూజ చేయడం జరిగింది. ఈ సందర్భంగా లబ్దిదారులు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇంటితో తమ కల నెరిందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి, హౌసింగ్ మినిస్టర్ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సిరెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, డైరక్టర్లు, ఇందిరమ్మ కమిటీ మెంబర్లు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.



## అథ్లెటిక్స్‌లో మెరిసిన మెరీడియన్ విద్యార్థులు

**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్ :** సిద్దిపేట జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన జిల్లా అథ్లెటిక్ పోటీలలో మెరీడియన్ పాఠశాల విద్యార్థులు వివిధ విభాగాలలో ప్రతిభ చాటారు. సిద్దిపేటలో నిర్వహించిన అథ్లెటిక్స్‌లో 8వ తరగతికి చెందిన హరిసా కౌరిన్ లాంగ్‌జంప్‌లో అండర్ 14 విభాగంలో బంగారు పతకం, అండర్14 పరుగు పందెంలో 8వ తరగతికి చెందిన షాద్మాన్ బ్రోంజ్ మెడల్, అండర్10 పరుగు పందెంలో 4వ తరగతి విద్యార్థి ఆద్య బ్రోంజ్ మెడల్, అండర్10 స్టాండింగ్ బ్రాండ్ జంప్ విభాగంలో 3వ తరగతి విద్యార్థి హర్షిత్‌రెడ్డి బ్రోంజ్ మెడల్స్ సాధించారని పాఠశాల ప్రిన్సిపల్స్ రాజేందర్‌రెడ్డి, సౌజన్య, దినేష్‌లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల డైరెక్టర్‌లు దేవేందర్‌రెడ్డి, రాజా వెంకట్‌రెడ్డిలు, ఉపాధ్యాయులు తదితరులు అభినందించారు.

## నక్షబాట పునరుద్ధరణతో రైతుల సంతోషం

**ప్రజాపక్షం/శివ్వంపేట :** శివ్వంపేట మండలం కొంతాన్‌పల్లి గ్రామ శివారులో వ్యవసాయ భూముల్లోకి వెళ్లే నక్షబాట రోడ్డును ఓ వెంచర్ యజమానులు గత పదేళ్లుగా కబ్జా చేయయడంతో స్పందించిన రెవెన్యూ అధికారులు నక్షబాటను పునరుద్ధరణ చేయడంతో స్థానిక తాజా మాజీ సర్పంచ్ గైనిబైటి శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఎంపిటిసి ఇందిరశ్రీనివాస్‌ల ఆధ్వర్యంలో రైతులు సంతోషం వ్యక్తం చేశారు. పదేళ్లుగా అనేక అవస్థలు ఎదురుకున్నామని, కరీంకుంట వరకు నక్షబాటను పునరుద్ధరణ చేసిన రెవెన్యూ అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. కరీంకుంటకు వెళ్లే దారి రైతులు స్వచ్ఛందంగా డబ్బులు వేసుకొని రోడ్డును వేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామకమిటీ అధ్యక్షుడు సంతోష్, రైతులు దేవలింగం, శివశంకర్, శ్రీనివాస్, కృష్ణ తదితరులు ఉన్నారు.



## పారిశుద్ధ్య కార్మికుల ముందస్తు అరెస్టులు

**ప్రజాపక్షం/నిజాంపేట్ :** నిజాంపేట మండల కేంద్రంలో శుక్రవారం పారిశుద్ధ్య కార్మికులను ముందస్తు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత మూడు నెలలుగా జీతాలు రాకపోవడంతో ప్రభుత్వ వైఖరిని వ్యతిరేకిస్తూ హైదరాబాద్ సెక్రటేరియెట్ వెళ్తున్న కార్మికులను ముందస్తు అరెస్ట్ చేయడం దారుణం అన్నారు. పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాని కోరారు. పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కలను నెరవేరుస్తున్న ప్రభుత్వం

### ఆవుల రాజిరెడ్డి



**ప్రజాపక్షం/నర్సాపూర్ :** నిరుపేదల సొంతింటి కళను కాంగ్రెస్ ప్రభుత్వం సాకారం చేస్తుందని నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి, పాల్గొన్నారు. నర్సాపూర్ మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి లింగాపూర్ అచ్చంపేట మహ్మదాబాద్ చిప్పల్, తుర్తి జక్కపల్లి మూసాపేట్ గ్రామాలలో పర్యటించి ప్రభుత్వం నుంచి మంజూరైన ఇందిరమ్మ ఇళ్లకు వారు ముఖ్య అతిథులుగా హాజరై భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు తో పేద ప్రజల కళ్ళలో ఆనందం కనిపిస్తుందన్నారు . తమ ఇంటికి భూమి పూజ చేసేందుకు రావాలని నిరుపేద ప్రజలు తమను స్వచ్ఛందంగా ఆహ్వానిస్తున్నారని అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వంలో ఏ ఒక్క గ్రామానికి కూడా ఒక్క ఇల్లు మంజూరు చేసిన పాపాన లేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విడతల వారీగా అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసేందుకు కృషి చేస్తుందని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు జ్యోతి సురేష్ నాయక్, లలిత నర్సింగ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మల్లేశం కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాస్ గుప్తా, ఉదయ్, హర్షవర్ధన్ సురేష్ గౌడ్, నరసింహ గౌడ్, అన్నం రవి, మేఘమాల కిషన్ తదితరులు ఉన్నారు.

## పూరి జగన్నాథ స్వామిని ఆలయంలో బాబు ముదిరాజ్ ప్రత్యేక పూజలు

**ప్రజాపక్షం/మనోహరాబాద్ :** మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలోని మేజర్ గ్రామ పంచాయతీ కళ్ళకల్ గ్రామానికి చెందిన సాయం బాబు ముదిరాజ్ ఒడిశా రాష్ట్రంలోని పూరి జగన్నాథ స్వామి రథయాత్ర సందర్భంగా శుక్రవారం జగన్నాథుడిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకొని మనసులో ఉన్న కోరికలను కోరుకుంటే తప్పకుండా నెరవేరుతాయని వారు అన్నారు. రథయాత్రలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నట్లు వారు తెలిపారు.



## గ్రామ పంచాయతీ కార్మికుల ముందస్తు అరెస్ట్...విడుదల

**ప్రజాపక్షం/పాపన్నపేట :** గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం రోజు పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ ఆఫీస్ ముట్టడికి వెళ్తున్న పంచాయతీ కార్మికులను పాపన్నపేట పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేసి పాపన్నపేట పోలీసు స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ పోలీసులు అడ్డుకొని కార్మికులందరికీ అరెస్టు చేయడం దారుణమన్నారు. గ్రామ పంచాయతీ కార్మికులకు ఉరితాడుగా ఉన్న మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 51ని సవరించాలని, పాత పద్ధతిలో ఉన్న కేటగిరి వారీగా విధులు నిర్వహించాలని జీవో నెంబర్ 60 ప్రకారం కేటగిరీలుగా వేతనాలు చెల్లించాలని ఆన్‌లైన్ లో పేరు లేని వారి పేర్లు నమోదు చేయాలన్నారు. వీరికి కూడా వేతనాలు ఇవ్వాలని వేతనాలు పెంచాలని ఎలక్షన్‌లో ఇచ్చిన హామీల మేనిఫెస్టో అమలు చేయాలని పర్మినెంట్ చేయాలని ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రత్యేక హోదా కల్పించాలని అర్హత ఉన్నవారికి ప్రమోషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సామెల్, నాగేష్ గౌడ్, బాబు, శేఖర్, పండు, రాములు, గోపాల్, తదితర గ్రామ పంచాయతీ వర్కర్లను ముందుగా అరెస్టు చేశారు.



# 29న మాదిగల ఆత్మీయ సమ్మేళనం

**ప్రజాపక్షం/పెద్దపల్లి టౌన్ :** మాదిగ అఫిషియల్, అండ్ ప్రొఫెషనల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఆధ్వర్యంలో అన్ని మాదిగ సంఘాలని కలుపుకుని తెలంగాణ రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్, ఏడు గురు మాదిగ ఎమ్మెల్యేలకు ఈనెల 29న కరీంనగర్ ఏఎంఆర్ ఉన్నతి కన్వెన్షన్ అల్గునూర్ లో ఘనంగా సన్మానం చేయనున్నట్లు మాదిగ సంఘాల నాయకులు తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని సమస్త మాదిగలు పార్టీలకతీతంగా పెద్ద ఎత్తున సన్మాన మహోత్సవానికి తరలి రావాలని పిలుపునిచ్చారు. ఆత్మీయ సమ్మేళనం పోస్టర్లు విడుదల చేశారు. ఈ సందర్భంగా మాది గ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ ఆసంపల్లి నాగరాజు, ఆలిండియా అంబేద్కర్ సంఘం రాష్ట్ర భాధ్యులు మామిడిపల్లి బాపయ్య, సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం, ఈర్ల సురేందర్ మాట్లాడుతూ ఇది గొప్ప నిర్ణయం అని దీనికి అన్ని సంఘాల బాధ్యులు సహకరించాలని కోరారు. మహనీయుల ఆశయ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు బొంకూరు కైలాసం, అక్కపాక తిరుపతి, కల్లెపల్లి అశోక్, కుక్క శ్రవణ్, బొంకూరి శ్రీధర్, శ్రీనివాస్, నరేందర్, కుక్క అశోక్, బచ్చలి రాజయ్య, తదితరులు హాజరై ప్రసంగించారు.

# కొత్తగట్టులో విద్యుత్ అధికారుల పొలంబాట

**ప్రజాపక్షం/శంకరపట్నం:** మండల పరిధిలోని ఆముదాలపల్లి సెక్షన్ కొత్తగట్టు గ్రామంలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో అధికారులు శుక్రవారం పొలంబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్ఈ మేక రమేష్‌బాబు హాజరై మాట్లాడారు. విద్యుత్ సమస్యలు వచ్చినప్పుడు సొంతంగా మరమ్మత్తులు చేయవద్దని రైతులకు సూచించారు. రైతులు ప్రతి ఒక్కరూ అధికారికంగా కనెక్షన్ తీసుకుని విద్యుత్ వినియోగించుకోవాలని తెలిపారు. ఏమైనా లూజ్ లైన్లు, తక్కువ ఎత్తులో ఉన్న, ట్రాన్స్‌ఫార్మర్ గద్దెలు, లైన్లు ప్రమాదకరంఆ ఉంటే తమ సిబ్బంది దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కరిస్తామని తెలిపారు. విద్యుత్ మోటార్లకు కెపాసిటర్లు పెట్టుకుంటేనే లాభదాయకమన్నారు.

రైతుల సమస్యల పట్ల అధికారులు స్పందించకుంటే ఫ్రీ నెంబర్ 1912 నెంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలన్నారు. టెక్నికల్ డీఈ కె.ఉపేందర్, సెక్షన్ ఏఈ యస్.రఘు, లైన్ ఇన్స్‌పెక్టర్ కృష్ణ, విద్యుత్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



## రాజిరెడ్డిని విమర్శించే స్థాయి బిఆర్ఎస్ నాయకులకు లేదు

### మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాసరావు

**ప్రజాపక్షం/కౌడిపల్లి :** నిస్వార్థ ప్రజా సేవకుడు ఆవుల రాజిరెడ్డిని పదవి లేకుండా గత ఐదు ఆరు సంవత్సరాలుగా ప్రజాసేవ చేస్తూ గ్రామాల్లో శుభ కార్యాలకు దేవాలయాలకు గృహప్రవేశాలకు అశుభ కార్యక్రమాలకు సొంత డబ్బులు ఖర్చుపెట్టుకుని నిస్వార్థ ప్రజాసేవ చేస్తుంటే వారిని విమర్శించే నైతిక హక్కు కౌడిపల్లి మండల బిఆర్ఎస్ నాయకులకు లేదని, స్థాయిని మించి ఎవరు మాట్లాడారో గుర్తుంచుకోవాలని, కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే బిఆర్ఎస్ నాయకులు ఆరోపణలు చేస్తున్నారని, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పట్లోరి శ్రీనివాస రావు ఆరోపించారు. శుక్రవారం మండల పరిధిలోని ధర్మసాగర్ గేటు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శ్రీనివాసరావు మాట్లాడారు. ఒక వ్యక్తిని విమర్శించే ముందు తమ స్థాయిని గుర్తుపెట్టుకోవాలని బిఆర్ఎస్ నాయకులను ఎద్దేవా చేశారు. పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలలో ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణని ఈరోజు బీద రాష్ట్రంగా చేసిన ఘనత బిఆర్ఎస్ పార్టీది అన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాసరావు, జిల్లా పార్టీ జనరల్ సెక్రెటరీ సయ్యద్ పాషా, మండల జనరల్ సెక్రెటరీ ప్రవీణ్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ అశోక్ గౌడ్, జిల్లా ఎస్టి సెల్ అధ్యక్షులు కోర్ర శ్రీనివాస్ నాయక్, సీనియర్ నాయకులు అనుమవోల్ల రాములు, సత్యగౌడ్, బీసీ సెల్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, వీర గౌడ్, చార్ల శ్రీనివాస్ గౌడ్, రాజు, బాల గౌడ్, పామ్ శేఖర్, సారా లక్ష్మీనారాయణ గౌడ్, పద్మ బలరాజ్, దేవులపల్లి గ్రామ అధ్యక్షుడు కొడపాక లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన

**ప్రజాపక్షం/అల్లాదుర్గం :** పేదల సొంతింటి కల నెరవేర్చడానికి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం లో భాగంగా శుక్రవారం మండలం లోని ముస్లాపూర్ సిల్వర్ గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ చేసిన ఎంపీడీవో చంద్రశేఖర్ ఆయన మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్లు సకాలంలో పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. అనంతరం సీతానగర్ గ్రామంలో నర్సరీలో మొక్కలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ లింగప్ప, ఏపీవో సుధాకర్ పంచాయతీ కార్యదర్శి నాగరాజ్, అనిత తదితరులు ఉన్నారు.

## ఏడుపాయల హుండీ ఆదాయం 48 లక్షలు 48 వేల 340 రూపాయలు

**ప్రజాపక్షం/పాపన్నపేట :** పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వన దుర్గ భవాని దేవస్థానం హుండీ లెక్కించగా 48 లక్షల 48 వేల 340 రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి చంద్రశేఖర్, దేవాదాయ శాఖ స్పెషల్ ఆఫీసర్ సహాయ కమిషనర్ అంజనీ దేవి వెల్లడించారు. శుక్రవారం ఏడుపాయల క్షేత్రంలోని గోకుల్ షెడ్ లో వారి పర్యవేక్షణలో శ్రీ వెంకట అన్నమాచార్య సేవా ట్రస్ట్ సభ్యులు హుండీ లెక్కించారు. 60 రోజులకు గాను వెండి బంగారం మినహా హుండీ ఆదాయం 48 లక్షల 48 వేల 340 రూపాయలు ఆదాయం వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆలయ సిబ్బంది పాపన్నపేట పోలీస్ సిబ్బంది సేవా సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





## ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన

### మంజూరు పత్రాలను అందజేసిన ఆత్మ కమిటీ చైర్మెన్ వై .ప్రభు

**ప్రజాపక్షం/కొండాపూర్ :** రాష్ట్ర ప్రభుత్వం ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను అందిస్తుంది. అందులో బాగంగానే మండల పరిధిలోని మాందాపూర్ గ్రామంలో అర్హులైన ఇల్లు లేని పేదలను గుర్తించి వారికి మంజూరు పత్రం అందజేశారు. అనంతరం ఇండ్లకు భూమి పూజ చేసి ముగ్గు పోశారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మేన్ వై. ప్రభు కాంగ్రెస్ నాయకులు నరసింహా రెడ్డి మాట్లాడుతూ ఇల్లు లేని అర్హులైన ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ ప్రభుత్వం తప్పకుండా ఇండ్లు మంజూరు చేస్తుందని పేదల సంక్షేమమే ప్రభుత్వ ద్యేయంగా పనిచేస్తు దన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ వై ప్రభు , కొండాపూర్ ఎంపిటీసీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నరసింహారెడ్డి , మాదాపూర్, గ్రామ పంచాయతీ సెక్రటరీ రజిత నాయకులు సంగమేశ్వర్ గ్రామస్థులు ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులు పాల్గొన్నారు.



## నూతన సిఐ, ఎస్సైలకు శుభాకాంక్షలు తెలిపిన విలేకరులు

**ప్రజాపక్షం/కొండాపూర్ :** కొండాపూర్‌కు ఇటీవల బదిలీపై వచ్చిన సిఐ సుమన్ కుమార్‌ను, ఎస్సై పోమేశ్వరిని శుక్రవారం నాడు కొండాపూర్ పోలీస్ స్టేషన్ హౌస్‌లో మాజీ ఎంపిటిసిల ఫోరం అద్యక్షులు విజయభాస్కర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కుమార్‌ల తో కలిసి కొండాపూర్ మీడియా బృందం మర్యాదపూర్వకంగా కలిసి వారికి స్వాగతం పలకుతూ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో విలేకరులు, రాజు, రమేష్ గౌడ్, శేఖర్, అనంతయ్య, నర్సింలు, శ్రీకాంత్ రెడ్డి, శేఖర్, అనిల్ బాలయ్య, రవి, ప్రవీణ్ పాల్గొన్నారు.

# మంజీరా డ్యాం సేఫ్, ఎలాంటి పగుళ్ళు లేవు

### మరమ్మతుల కోసం మూడున్న కోట్ల కేటాయించాం

### నీటి పారుదల శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జ



**ప్రజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధి :** మంజీరా డ్యాం ను శుక్రవారం నీటిపారుదల శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జ ,అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ లతో కలిసి మంజీర డ్యాంను పరిశీలించారు. ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. జంటనగరాలకు త్రాగు నీరు అందించే మంజీరా నది సేప్ అని అన్నారు. డ్యాం ఏలాంటి పగుళ్లు లేవన్నారు. మరమ్మతుల కోసం మూడున్నర కోట్ల రూపాయలు కేటాయించమన్నారు. డ్యాం పనుల కోసం అధ్యయనం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓ రవీందర్‌రెడ్డి హెచ్.ఎం, డబ్ల్యు, ఎస్. పటాన్ చెరువు డివిజన్ II జనరల్ మేనేజర్ మాణిక్యం, రాజంపేట్ అండ్ కులబ్గూర్ డిజిఎం ఏ. రామకృష్ణ, నీటీపారుదల శాఖ అధికారులు ,అదికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ మట్టి తరలింపును అడ్డుకున్న గ్రామస్థులు

### ఆరు లారీలను సీజ్ చేసిన తహసీల్దార్ బి. అశోక్



**ప్రజాపక్షం/కొండాపూర్ :** కొండాపూర్ మండల పరిధిలోని మండల కేంద్రమైన కొండాపూర్ పెద్ద చెరువు నుండి స్థానిక రైతులు వారి వ్యవసాయం కొరకు పోలంలో నల్ల మట్టిని పోయించుకొనుటకు రెవెన్యూ, ఇరిగేషన్ అదికారుల అనుమతి తీసుకొని అనుమతులు తీసుకున్న వ్యక్తులు ఆ మట్టిని స్థానిక వ్యవసాయ భూమిలో పోయకుండా నిబందనలకు విరుద్ధంగా అక్రమంగా దూర ప్రాంతాలకు తరలిస్తుననట్లు స్థానికులు గ్రామస్థులు రైతులు గుర్తించి అక్రమంగా మట్టి తరలిస్తున్నలారీలను అడ్డుకొని రెవెన్యూ అధికారులకు సమాచారం ఇవ్వగా రెవెన్యూ అధికారులు మట్టి తరలిస్తున్న ఆరు లారీలను సీజ్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అనుమతులు లేకుండా నిబందనకు విరుద్ధంగా ఎంర్రైనా అక్రమంగా మట్టిని తరలిసేత శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని కొండాపూర్ తహసీల్దార్ బి. అశోక్ తెలిపారు.

# ధర్మ సంరక్షణ కోసమే వేద విద్య

### తర్వలో మరో నాలుగు పాఠశాలలు



**ప్రజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధి :** సనాతన ధర్మ సంరక్షణ కోసమే వేద విద్యాలయాలను కొనసాగిస్తున్నామని తల్లి దండ్రులు వారి పిల్లలకు వైదిక, హిందూ సంప్రాదాయ, దర్మాలను నేర్పించాలని బర్దిపూర్ దత్తగిరి ఆశ్రమ పీఠాదిపతులు, వైర్యాగ్య శిఖామణి, అవదూత గిరి మహారాజ్ మహంత్ డాక్టర్ సిద్దేశ్వరనంద గిరి మహారాజ్ అన్నారు. సంగారెడ్డి జిల్లా బర్దిపూర్ ఆశ్రమ వైదిక పాఠశాలలో 2025 సంవత్సరానికి మొదటి విడతగా 35 మంది ఎంపికైన విద్యార్థులకు లింగ దీక్ష చేసి విద్యా సంవత్సరాన్ని ప్రారంభించారు. అన్ని వర్గాల వారికి వేద విద్యను అందిస్తున్నామన్నారు. పిల్లలకు వైదిక హిందూ సాంప్రదాయాలు ,దర్మాలను నేర్పించడం ద్వారానే భవిష్యత్ తరాలకు సనాతన ధర్మాన్ని అందించగగలమని పేర్కొన్నారు. ఇది కేవలం అక్షర జ్ఞానం మాత్రమే కాకుండా ధార్మిక విలువలను సంస్కృతిని పరిరక్షించే ఒక బృహత్తర యజ్ఞమని సిద్దేశ్వరా నందగిరి మహారాజ్ వివరించారు. త్వరలో నారాయణ ఖేడ్ ,బుదేరా, హైదరాబాద్ తదిరత ప్రాంతాలలో వైదిక పాఠశాలలను ప్రారంభించి వేద విద్యను మరింత మంది చిన్నారులకు వేద జ్ఞానం అందించే ప్రణాళికలున్నాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మతృశ్రీ అనసూయ,మాత, నందిని శ్రీగిరి మాత , తెలుగు రాష్ట్రాల భక్తులతో పాటు మహారాష్ట్ర ,కర్ణాటక కు చెందిన విద్యార్థులు తల్లిదండ్రులు హాజరు కావడంతో ఆశ్రమ పరిసరాలు సందడిగా మారాయి.



## ఎంపి రఘునందన్ సమక్షంలో... బిజెపిలో చేరిన పంజాల రాజు గౌడ్

**ప్రజాపక్షం/గజ్వేల్ :** గజ్వేల్ మున్సిపల్‌కు చెందిన కాంగ్రెస్ నేత పంజాల రాజు గౌడ్ శుక్రవారం మెదక్ ఎంపి మాధవనేని రఘునందన్ రావు సమక్షంలో బిజెపిలో చేరారు. ఈ సందర్భంగా ఎంపి రఘునందన్ ఆయనకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎంపి రఘునందన్ రావు మాట్లాడుతూ, వచ్చే స్థానిక ఎన్నికల్లో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీపై బిజెపి జెండా ఎగరడం ఖాయమని తెలిపారు. ఇందుకు ఎంపి ఎన్నికల్లో తనకు మెజార్టీ రావడం ఉదాహరణగా గుర్తు చేశారు. అయితే అ దిశగా కార్యకర్తల కృషి చేయాలని ఆకాంక్షించారు. పంజాల రాజు గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో తమ కుటుంబం ఎన్నో ఏళ్లుగా పని చేస్తుందని, అయినప్పటికీ తగిన గుర్తింపు లేకపోవడం ఆవేదనకు గురిచేసిందని అన్నారు. అయితే బిజెపి విధానాలు నచ్చి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అందిస్తున్న సుపరిపాలన, కేంద్ర పథకాలు చక్కటి ఫలితాలు ఇస్తున్నట్లు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు శంకర్ ముదిరాజ్, పట్టణ శాఖ అధ్యక్షులు మనోహర్ యాదవ్, మండల పార్టీ అధ్యక్షులు పంజాల అశోక్ గౌడ్, నాయకులు వెంకట్ రెడ్డి, నత్తి శివకుమార్, నాగు ముదిరాజ్, భాస్కర్‌రెడ్డి, మన్నే శేఖర్, నాయిని సందీప్, మాడ్గురి నరసింహా, బారు అరవింద్, కర్ణల శ్రీనివాస్, ఇప్ప స్వామి, వడ్డేపల్లి ప్రసాద్, వంజరి రాజు, తలారి రాజు, పంజాల శివకుమార్ గౌడ్, రాజు రజక, గడియారం రాజేశ్వర్ చారి తదితరులు పాల్గొన్నారు.



## జిల్లాలో కొనసాగుతున్న పూరి జగన్నాథ యాత్ర

**ప్రజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధి :** సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గంలో ఇస్నాపూర్ పట్టణంలో పూరి జగన్నాథ్ యాత్ర సందర్బంగా స్వామి వారిని ఉమ్మడి మెదక్ ,నిజాంబాద్, ఆదిలాబాద్ ,కరీనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అంజిరడ్డి , పటాన్చెరు నియోజక వర్గ శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ,సంగారెడ్డి బీజేపి ప్రధాన కార్యదర్శి కోల్కూర్ రాజశేఖర్ రెడ్డి అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్ గుప్తా మండల అద్యక్షులు కావలి వీరేశం , బిజెపి నాయకులు కార్యకర్తలు తదతరులు పాల్గొన్ని దర్శించుకున్నారు.

# కాంగ్రెస్‌తోనే పేదలకు సొంతింటి కల సాకారం

### పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు

### కవ్వంపల్లిపై అనుచిత వాఖ్యలు చేస్తే సహించేది లేదు

**ప్రజాపక్షం/బెజ్జంకి :** కాంగ్రెస్ ప్రభుత్వంతోనే నిరు పేదలకు సోంతింటి కల సాకరమవుతుందని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు ముక్కీస రత్నాకర్ రెడ్డి అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోని స్థానిక ఫంక్షన్ హల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏఎంసి చైర్మెన్ పులి కృష్ణతో కలిసి వారు మాట్లాడారు.గత పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వంలో మాజీ ఎంఎల్ఏ రసమయి బాల కిషన్ మండల పరిధిలోని బేగంపేట,కల్లెపల్లి,గుగ్గిళ్ళ గ్రామాల్లో డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణానికి శిలఫలకాలు ఏర్పాటు చేసి ఎందుకు నిర్మాణాన్ని చేపట్టలేదని ప్రశ్నించారు.ఇల్లు లేని నిరుపేదలకు సొంతింటి కళ నెరవేరేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ పథకాన్ని ప్రవేశపెట్టిందని అందులో భాగంగానే స్థానిక ఎంపిడివో,గ్రామ పంచాయితీ కార్యదర్శి,కమిటీ సభ్యులచే ఎంపిక చేసి పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లును మంజూరు చేసిందని



అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే మానకొండూర్ ఎంఎల్ఏ డా.కవ్వంపల్లి సత్యనారాయణపై మాజీ ఎంఎల్ఏ రసమయి బాలకిషన్ అనుచిత వాఖ్యలు చేస్తున్నారని మరోసారి పునరావృతం అయితే సహించేది లేదని కాంగ్రెస్ నాయకులు హెచ్చరించారు.లబ్దిదారులు మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో తాము విసిగి పోయామని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన అతి తరుణంలోనే ఇల్లు లేని మాకు సొంతింటి కళ నేరవేరేందుకు కృషి చేసిన స్థానిక ఎంఎల్ఏ కవ్వంపల్లి సత్యనారాయణకు రుణపడి ఉంటామని తెలిపారు.ఈ సమావేశంలో ఏఎంసి వైస్ చైర్మెన్,డైరెక్టర్లు,మాజీ ప్రజాప్రతినిధులు,పార్టీ ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ అంటేనే పేదోడి

# సంక్షేమ పథకాల ప్రభుత్వం

**ప్రజాపక్షం/కొండపాక :** పేద ప్రజల అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని మాజీ ఎమ్మెల్యే డీసీసీ అధ్యక్షుడు తూముకుంట నర్సారెడ్డి అన్నారు.కొండపాక మండలం వెలికట్ట, సిరసనగండ్ల గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను శుక్రవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అంటేనే పేదల ప్రభుత్వమని పేదోడికి ఇల్లు, వైద్యం, విద్య అందించడమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమన్నారు.నియోజకవర్గ వ్యాప్తంగా 3500 ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేశామని తెలిపారు.ఇండ్లు లేని అర్హులకు అందరికి ఇల్లు వచ్చేలా కృషి చేస్తామన్నారు.కాంగ్రెస్ కార్యకర్తలు అధైర్య పడవద్దని గ్రామాల్లో నిరుపేదలకు ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేయాలని కోరారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలిచేలా కృషి చేయాలని కోరారు.అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి చిత్ర పటానికి పాలభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ భూమి రెడ్డి, కొండపాక మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, వైస్ చైర్మన్ పరుశురాములు, ఎంపీడీవో వేంకటేశ్వర్లు, మండల అధ్యక్షుడు వాసరి లింగరావు, పిఎసిఎస్ డైరెక్టర్ బూర్గుల సురేందర్ రావు, సీనియర్ నాయకులు కొయ్యడ వేంకటేశం, గజ్వేల్ సుదర్శన్, మంచాల చిన్న శ్రీను, కనకరాములు, పెరుగు తిరుపతి, నరేందర్‌రావు, శ్రీకాంత్, సిద్దులు, రాజు, పార్టీ కార్యకర్తలు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థికంగా ఎదగాలి

## జగిత్యాల జిల్లా సెర్ప్ ఎపిడి సునీత



**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ :** జగిత్యాల రూరల్ మండలంలోని తాటిపల్లి, చల్ గల్, అంతర్గం గ్రామాలలో మహిళ సంఘాల సభ్యులు ఏర్పాటు చేసుకున్న వివిధ యూనిట్లను జగిత్యాల జిల్లా సెర్ప్ ఎపిడీ సునీత శుక్రవారం రోజున పరిశీలించారు. చలగల్ గ్రామంలో పి.ఎం.ఎఫ్. ఎం.ఇ. ద్వారా ఏర్పాటు చేసిన పిండి గిర్నీ, అల్లం, వెల్లుల్లి, కారం, పసుపు యూనిట్లను, డైరీ యూనిట్ ని, అంతర్గం గ్రామ సభ్యురాలు డిమార్ట్ వద్ద ఏర్పాటు చేసిన టీ, టిఫిన్, బిర్యానీ హోటల్ తదితర యూనిట్లను జగిత్యాల జిల్లా సెర్ప్ ఎపిడీ సందర్శించారు. జగిత్యాల జిల్లా సెర్ప్ ఎపిడీ సునీత మాట్లాడుతూ మహిళ సంఘాల సభ్యులు ఆదాయభివృద్ధి కార్యక్రమాలు ఏర్పాటు చేసుకోవాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు అందజేస్తున్న పలు సంక్షేమ పథకాలకు సంబందించి జిల్లా గ్రామీణభివృద్ధి శాఖ అధికారి పర్యవేక్షణలో మహిళ శక్తి కార్యక్రమాల ద్వారా అభివృద్ధి చెందెల సెర్ప్ సిబ్బందితో ప్ర ణాళికలు రూపొందించి బ్యాంక్ లింకేజి, స్త్రీనిధి, గ్రామ సంఘం రుణాలు, ఇతర సబ్సిడీ రుణాల ద్వారా అందించి యూనిట్స్ ఏర్పాటు చేయించి మహిళల ఆర్థికాభివృద్ధికి పాటుపడేలా చేయడం జరుగుతుందని అన్నారు. అలాగే వి.ఓ.ఏ.ల ద్వారా ఉల్లాస్, టాస్ ఆన్లైన్ లో నమోదు ప్రక్రియను పరిశీలించడం జరిగింది. వారి వెంట నాన్ ఫామ్ డి.పి.యం. వెంకటేశం, మండల ఎపియం వి.గంగాధర్, సీ.సీ.పి. గంగారాం, వి.ఓ.ఏ.లు లౌక్య, విజయ, యూనిట్ సభ్యులు తదితరులు ఉన్నారు.

## అంతర్గాంలో ఇందిరమ్మ ఇళ్లు ప్రారంభం



**ప్రజాపక్షం/అంతర్గాం :** పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండల కేంద్రంలో నూతనంగా మంజూరైన ఇందిరమ్మ ఇళ్లకు తహసీల్దారు తూము రవీందర్ పటేల్ శుక్రవారం ముగ్గు పోసి నిర్మాణ పనులను ప్రారంభించారు. బాణాల అనూషలక్ష్మ ణ్ ఇంటి నిర్మాణం పనులను ప్రారంభించారు. ఇళ్ల నిర్మాణంలో ఏలాంటి సాయం కావాలన్న తాను అందజేస్తానని తహసీల్దారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్పీడీవో బైరి వేణుమాధవ్, పర్యవేక్షణాధికారి ఎం.కరుణాకర్, కార్యదర్శి అంకం రవి, డీసీసీ ప్రధాన కార్యదర్శి పూదరి సత్తయ్యగౌడ్, మాజీ సర్పంచి చింతల ప్రసన్న, బానాల బుజ్జి బాబు, నాయకులు అబ్దుల్ మిరాజ్, బాణాల యాదమ్మ, అధికారులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ ఉద్యోగుల ముందస్తు అరెస్ట్



**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** గ్రామపంచాయతీ ఉద్యోగుల సమస్యలపై సిఐటియు ఆధ్వర్యంలో హైదరాబాదులో తలపెట్టిన ధర్నాను విజయవంతం చేయడానికి బయలుదేరిన గ్రామపంచాయతీ ఉద్యోగుల సంఘం నాయకులను సుల్తానాబాద్ పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. గ్రామపంచాయతీ ఉద్యోగుల సంఘం జేఏసీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు జొన్న కోటి వెంకటేష్, మండల అధ్యక్షుడు ఆసరి రమేష్, అమ్ముల సంపత్, గుడుగుల విద్యాసాగర్, సిరిసిల్ల వికాస్, లను గ్రామపంచాయతీ కరోబార్లను సుల్తానాబాద్ పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు.

## బండి రమేష్ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు



**ప్రజాపక్షం/ముత్తారం :** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండి రమేష్ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని రమేష్ ఆకస్మిక మృతి చాలా బాధాకరమని కాంగ్రెస్ పార్టీ జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు, మాజీ జెడ్పిటిసి చోప్పరి సదానందం అన్నారు. శుక్రవారం పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని సీతంపేట గ్రామంలోని మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు బండి శ్రీదేవి భర్త రమేష్ అనారోగ్యంతో హైదరాబాదులో నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు సదానందం సీతంపేట లో రమేష్ పార్థివదేహానికి పూల మాలవేసి ఘనంగా నివాళులర్పించారు. రమేష్ కుటుంబ సభ్యులను ఓదార్చారు.మీ కుటుంబానికి మంత్రి శ్రీధర్ బాబు ఆశీర్వాదాలు ఎప్పటికీ ఉంటాయన్నారు.వారి వెంట సీతంపల్లి మాజీ సర్పంచ్ పులిపాక నాగేష్ తో పాటు కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు, కార్యకర్తలు రమేష్ కు నివాళులర్పించారు.

## ప్రాథమిక ఆరోగ్య సేవలు సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా వైద్యాధికారి వెంకటరమణ



**ప్రజాపక్షం/కొత్తపల్లి:** మహిళలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటరమణ అన్నారు. కరీంనగర్ రూరల్ మండలంలోని ఎలబోతారం గ్రామంలో నిర్వహించిన శుక్రవారం సభకు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. చామనపల్లి వైద్యాధికారి డాక్టర్ మనోహర్, టీం ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన ఆరోగ్య మహిళ క్లినిక్ను సందర్శించి రికార్డులను పరిశీలించారు. అనంతరం అక్కడకు వచ్చిన మహిళలతో జిల్లా వైద్యాదికారి వెంకటరమణ మాట్లాడుతూ ఆరోగ్య మహిళా క్లినిక్ను మహిళలలందరూ సద్వినియోగం చేసుకుని అధిక రక్తపోటు, షుగర్ వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచితంగా ఇస్తున్న మందులను వాడుకోవాలని చెప్పారు. అనంతరం స్కూల్ ప్రాంగణంలో మొక్కను నాటారు. కార్యక్రమంలో అదనపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుధ, పిఓ ఎంసిహెచ్ డాక్టర్ సన జవేరియా, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, చామనపల్లి వైద్యాధికారి డాక్టర్ మనోమర్, సిడిపివో సబిత, ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యర్తలు పాల్గొన్నారు.

## నూతన విద్యుత్ డైరెక్టర్లకు 1535 యూనియన్ సన్మానం



**ప్రజాపక్షం/గోదావరిఖని :** తెలంగాణ విద్యుత్తు సంస్థల్లో నూతన డైరక్టర్లుగా బాధ్యతలు స్వీకరించిన పి.బాలరాజు(హైడల్), వై.రాజశేఖర్‌రెడ్డి(థర్మల్ అండ్ ప్రాజెక్టు), బి.నాగ్య(కోల్ అండ్ లాజిస్టిక్స్), వీర మహేందర్(ఫైనాన్స్ అండ్ కమర్షియల్)లను శుక్రవా రం హైదరాబాద్‌లోని విద్యుత్తుసౌధలో కలిసి శాలు వాలతో సన్మానం చేసినట్లు రామగుండం పట్టణం బి థ ర్మల్ విద్యుత్తు కేంద్రానికి చెంది న తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయిస్ యూనియన్(1535) రాష్ట్ర ఉపాధ్యక్షుడు అబ్దుల్ తఖీ, ప్రధాన కార్యదర్శి(జెన్‌కో) గుర్రం కుమా రస్వామిలు తెలిపారు. యూనియన్ సెంట్రల్ కమిటి అధ్యక్షులు ఎం.ఎ.వజీర్, కార్యదర్శి డి.రాధాకృష్ణ, జెన్‌కో విభాగం రాష్ట్ర అధ్యక్షులు పి.రాము, రాష్ట్రంలోని ఇతర విద్యుత్తు స్టేషన్లకు చెందిన రాష్ట్ర నాయకులతో డైరక్టర్లను కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలియ జేసినట్లు వారు తెలిపారు. రాష్ట్రంలోని విద్యుత్తు సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగులు, కార్మికుల సమస్యలను పరి ష్కరించే విషయంలో సహకారం అందించాలని డైరక్ట ర్లను కోరినట్లు యూనియన్ నాయకులు తెలిపారు.

## మాదిగ ఆత్మీయ సమ్మేళనం వాల్ పోస్టర్ ఆవిష్కరణ



**ప్రజాపక్షం/జమ్మికుంట:** జమ్మికుంట పట్టణంలోని పాత వ్యవసాయ మార్కెట్ ఆవరణలో మాదిగ ఆత్మీయ సమ్మేళనం వాల్ పోస్టర్‌ను మాదిగ సంఘం నాయకుడు అంబాల రాజు ఆద్వర్యంలో నిర్వహించగా ముఖ్య అతిధిగా హాజరైన జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందంల చేతుల మీదుగా ఆవిష్కరించారు. మాదిగ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మాదిగ సంఘం నాయకులు ఆకనపల్లి భద్రయ్య, పాతకాల ప్రవీణ్, లింగంపల్లి అన్వేష్, మోరె ప్రశాంత్, ఇమ్మడి రాజు, రాచపల్లి రాజ్‌కుమార్, సప్పి రజనీకార్, మారపల్లి సుదర్శన్ తదితరులున్నారు.

## శ్రీసీతారామచంద్ర స్వామి ఆలయంలో హనుమాన్ చాలీసా పారాయణం



**ప్రజాపక్షం/ఇల్లందకుంట:** ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో హుస్నాబాద్‌కు చెందిన హనుమాన్ చాలీసా మహిళా భక్తబృందంచే హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించారు. సుమారు 100 మంది మహిళలు గత యేడాది నుంచి ప్రతి వారం ఏదో ఒక దేవాలయంలో హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆలయానికి రావడం అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు. ఐదు సార్లు హనుమాన్ చాలీసా పారాయణం చేసి అమ్మవారికి ఒడి బియ్యం సమర్పించడం జరిగిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాడిశెట్టి హేమలత, మాధవి, స్వరూపారాణి, రజిని, శ్రీదేవి, లావణ్య, రాధ, తిరుమల, వనజ, కవిత తదితరులున్నారు.

## జమ్మికుంట 'కస్తూర్బా గాంధీ'లో వైద్యశిబిరం




**ప్రజాపక్షం/జమ్మికుంట:** వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని జమ్మికుంట మున్సిపల్‌లోని కేశవపూర్‌లో గల కస్తూరిభా గాంధీ బాలికల గురుకుల విద్యాలయంలో డాక్టర్ సంధ్యారాణి ఆద్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. దగ్గు,జలుబు వంటి ఆరోగ్య సమస్యలున్న 34 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలికలకు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, రక్తహీనత వల్ల వచ్చే ఆరోగ్య సమస్యలు, సీజనర్ వ్యాధుల వ్యాప్తితో పాటు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. మంచి పోషక పధార్థాలు తీసుకోవాలని సూచించారు. ఆరోగ్య సమస్యలుంటే వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, సూపర్‌వైజర్ అరుణ, విద్యాలయ స్పెషల్ ఆఫీసర్ సుప్రియ, హెల్త్ అసిస్టెంట్ నరేందర్, ఏఎన్ఎంలు సరళ, రమాదేవి, ఆశా కార్యకర్త స్వప్న, ఉపాధ్యాయులున్నారు.

# 500 ఇండ్లలో పీఎం సూర్య ఘర్ యోజన అమలు లక్ష్యం

## పెద్దపల్లి కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్:** ప్రతి మండలంలో 500 ఇండ్లలో పీఎం సూర్య ఘర్ యోజన అమలు లక్ష్యంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పీఎం సూర్య ఘర్ యోజన పథకం అమలు సంబంధిత అధికారులతో మండలాల వారీగా సమీక్షించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మన ఇండ్ల పై సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్యానెల్స్ ఏర్పాటు చేసుకునేందుకు కేంద్ర ప్రభుత్వం 40 శాతం సబ్సిడీ అందిస్తుందని అన్నారు. 300 యూనిట్ల విద్యుత్తు వాడే వారు సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసుకుంటే కేంద్ర ప్రభుత్వం 60 నుంచి 78 వేల వరకు సబ్సిడీ అందిస్తుందని అన్నారు. 2 కిలో వాట్ల వరకు కిలో వాట్ కు 30 వేల రూపాయల చొప్పున సబ్సిడీ ఉంటుందని, తర్వాత అదనపు కిలో వాట కు 18 వేల రూపాయల సబ్సిడీ అందిస్తుందని, వీటిని మనం సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసుకున్న రెండు వారాలలో ప్రభుత్వం విడుదల చేస్తుందని అన్నారు. మన ఇంటి పైన ఏర్పాటు చేసుకున్న సోలార్ విద్యుత్ ప్యానెల్ ఉత్పత్తి చేసిన విద్యుత్ మన అవసరాలకు వాడుకుని మిగిలిన విద్యుత్ ను గ్రిడ్ కు అమ్మడం జరుగుతుందని అన్నారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన సోలార్ విద్యుత్ ప్యానెల్స్ ద్వారా ప్రతి నెలా వచ్చే 4 లక్షల బిల్లు ప్రస్తుతం రావడం లేదని, నెలకు 30 నుంచి 40 వేల ఆదాయం కలెక్టరేట్ కు వస్తుందని అన్నారు. ప్రతి మండలంలో 500 ఇండ్లు పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి యోజన పథకం క్రింద సోలార్ విద్యుత్ ప్యానెల్స్ ఏర్పాటు చేసుకునేలా మండల అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజలకు పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి యోజన పథకం పై విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు.జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి ఎం. కాళిందిని, జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన కాదు.. విధ్వంస పాలన

### రామగుండం మాజీ ఎమ్మెల్యే చందర్ డిమాండ్



**ప్రజాపక్షం/గోదావరిఖని :** రామగుండంలో ప్రజా పాలన కాదు, విధ్వంస పాలన కొనసాగుతుందని, ఏ సమయంలో తమ దుకాణాలు కూల్చుతారోనని చిరు వ్యాపారులు భయంతో వణుకుతున్నారని, ఇప్పటివరకు నష్టపోయిన బాధిత దుకాణదారులకు నష్టపరిహారం ఇవ్వాలని, వారికి అండగా బీఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తుందని రామగుండం మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ అన్నారు. శుక్రవారం ఆయన గోదావరిఖని చౌరస్తా సమీపాన కూల్చివేతకు గురైన బాధిత దుకాణదారులతో మాట్లాడి వారిని ఓదార్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు గోపు అయిలయ్యయాదవ్, నారాయణదాసు మారుతి, జెవి.రాజు, కల్వచర్ల కృష్ణవేణి, ఐత శివకుమార్, బొడ్డుపల్లి శ్రీనివాస్, అచ్చె వేణు, తోట వేణు, బొబ్బిలి సతీష్, దొమ్మేటి వాసు, నట్టు శ్రీనివాస్, బుర్ర వెంకన్న, కోడి రామకృష్ణకుమార్ నాయక్, ఆవునూరి వెంకటేష్, కిరణ్‌జీ, తిమోతి, ఆడెపు శ్రీనివాస్, చింటూ తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాతకు పుష్పార్చన



**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట :** మండల కేంద్రంలోని దుర్గమాతకు 108కమలాలతో మహిళలు పుష్పార్చన చేశారు. శుక్రవారం ఐవోబి బ్యాంకు ఎదురుగా ఉన్న అమ్మవారికి మొక్కులను సమర్పించుకున్నారు. అందరు ఆరోగ్యంగా ఉండాలని, వర్షాలు సమృద్ధిగా కురవాలని ఎలాంటి విపత్తులు జరగకుండా ఉండాలని దుర్గమ్మకు ప్రార్థించారు. కార్యక్రమంలో మహిళలు భక్తులు ఉన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులదే గెలుపు



**ప్రజాపక్షం/రామడుగు:** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులదే గెలుపు అని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మేకల ప్రభాకర్ యాదవ్ అన్నారు. శుక్రవారం మండలంలోని వెంకట్రావుపల్లి శక్తి కేంద్రం ఇంచార్జి బద్దం లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో లక్ష్మీ పూర్ గ్రామంలో వికసిత భారత్ రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మేకల ప్రభాకర్ యాదవ్ మండల శాఖ అధ్యక్షుడు మోడీ రవీందర్లు హాజరై మాట్లాడారు. కేంద్రంలోని నరేంద్రమోదీ బిజెపి ప్రభుత్వంతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయన్నారు. రాష్ట్రంలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాదిన్నర పాలనలో పూర్తిగా విఫలమయ్యిందని అన్నారు. త్వరలో జరగబోయే స్థానిక ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను గెలిపించాలని ,అందుకోసం కార్యకర్తలు అహర్నిశలు శ్రమించాలని కోరారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు పోచంపల్లి నరేష్, పురేళ్ల శ్రీకాంత్ గౌడ్, బూత్ కమిటీ అధ్యక్షుడు గుర్రం శ్రీనివాస్ గౌడ్, దైవాల తిరుపతి గౌడ్, మడికంటి శేఖర్, యువ మోర్చా మండల అధికారి ప్రతినిధి వంచ మనోజ్, మల్లయ్య, గోపు అనంతరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీలలో శుక్రవారం సభలు



**ప్రజాపక్షం/శంకరపట్నం:** శంకరపట్నం మండలం మొలంగూర్, అంబాలాపూర్ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాలలో శుక్రవారం సభలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సిహెచ్‌వో భాస్కర్ మాట్లాడుతూ మహిళలు, బాలింతలు, గర్భిణీలు తీసుకోవాల్సిన ఆహార పదార్థాలపై అవగాహనకల్పించారు. ఆరోగ్య మహిళ కార్యక్రమానికి సంబంధించిన సేవలను వినియోగించుకోవాలని సూచించారు. వర్షాకాలంలో పిల్లలకు వచ్చే అనారోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలని, వాంతులు, విరోచనాలు అయినట్లయితే అందుబాటులో ఆశ కార్యకర్త దగ్గర ఓఆర్ఎస్ ప్యాకెట్లు తీసుకుని తాగించాలని తెలిపారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు పద్మ, అరుణ, జెండర్ స్పెషలిస్ట్ కవిత, హెల్త్ సూపర్‌వైజర్ అనిల్ కుమార్, ఏఎన్ఎం కనకలక్ష్మి , అంగన్‌వాడీ టీచర్, ఆశాలు, కిశోర బాలికలు, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

## లీకేజీతో వృథాగా పోతున్న తాగునీరు

### చూసీచూడనట్టు వ్యవహరిస్తున్న ధరూర్ గ్రామ పంచాయతీ అధికారులు



**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ :** ధరూర్ గ్రామంలో దాదాపుగా పది రోజులుగా లీకేజీతో వృథాగా పోతున్న త్రాగునీరు పట్టించుకోని గ్రామ పంచాయతీ అధికారులు. జగిత్యాల అర్బన్ మండలంలోని ధరూర్ గ్రామంలో రోడ్డు పక్కన ఉన్న త్రాగునీరుకి సంభందించిన పైప్ లైన్ లీకేజీతో నీరు వృధాగా పోతూ రోడ్డు వెంట దాదాపుగా వంద మీటర్ల పైగా బురదమయంగా కావడంతో రహదారి దారి వెంట వెళ్ళే వహదనదారులు, పాదచారులకు ఇబ్బందిగా మారిందని ఇన్ని రోజులు గడుస్తున్న ధరూర్ గ్రామ పంచాయతీ అధికారులు చూసీచూడనట్లు ఉండడం పై వాహదధారులు, గ్రామ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇకనైనా ధరూర్ గ్రామ పంచాయతీ అధికారులు స్పందించి లీకేజీతో నీరువృధా కాకుండా మరమత్తు చూపించాలనిపలువురు అభిప్రాయపడుతున్నారు.

## 29న మాదిగల ఆత్మీయ సమ్మేళనం



**ప్రజాపక్షం/పెద్దపల్లి టౌన్ :** మాదిగ అఫిషియల్, అండ్ ప్రొఫెషనల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఆధ్వర్యంలో అన్ని మాదిగ సంఘాలని కలుపుకుని తెలంగాణ రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఏడుగురు మాదిగ ఎమ్మెల్యేలకు ఈనెల 29న కరీంనగర్ ఏఎంఆర్ ఉన్నతి కన్వెన్షన్ అల్గునూర్ లో ఘనంగా సన్మానం చేయనున్నట్లు మాదిగ సంఘాల నాయకులు తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని సమస్త మాదిగలు పార్టీలకతీతంగా పెద్ద ఎత్తున సన్మాన మహోత్సవానికి తరలి రావాలని పిలుపునిచ్చారు. ఆత్మీయ సమ్మేళనం పోస్టర్లు విడుదల చేశారు. ఈ సందర్భంగా మాదిగ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ ఆసంపల్లి నాగరాజు, ఆలిండియా అంబేద్కర్ సంఘం రాష్ట్ర భాధ్యులు మామిడిపల్లి బాపయ్య, సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం, ఈర్ల సురేందర్ మాట్లాడుతూ ఇది గొప్ప నిర్ణయం అని దీనికి అన్ని సంఘాల బాధ్యులు సహకరించాలని కోరారు. మహనీయుల ఆశయ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు బొంకూరు కైలాసం, అక్కపాక తిరుపతి, కల్లెపల్లి అశోక్, కుక్క శ్రవణ్, బొంకూరి శ్రీధర్, శ్రీనివాస్, నరేందర్, కుక్క అశోక్, బచ్చలి రాజయ్య, తదితరులు హాజరై ప్రసంగించారు.

## కమిటీ ఏర్పాటుతో నాకు సంబంధం లేదు :బిషప్ జిజె ఐజాక్



**ప్రజాపక్షం /సుల్తానాబాద్ :** ఈనెల 11న పెద్ద రాతుపల్లిలో జరిగిన పాస్టర్ల కమిటీతో నాకు ఎలాంటి సంబంధం లేదని, బిషప్ జి జె ఐజాక్ స్పష్టం చేశారు. శుక్రవారం జి జె ఐజాక్ మాట్లాడుతూ తాను సుల్తానాబాద్ ఇండియా మిషన్ ఫీల్డ్ ఫౌండర్‌గా ఉంటున్నానని స్పష్టం చేశారు. పెద్దపల్లికి చెందిన పాస్టర్లు రవితోపాటు ఇతర పాస్టర్లు తనను ఈ నెల 11న ఇండియామిషన్ ఫీల్డ్ ఫౌండర్లో సభ్యత్వం తీసుకుంటామని పెద్ద రాతుపల్లికి రావాలని ఆహ్వానించి, కమిటీ వేయాలని సూచించగా, తాను దానికి సమ్మతించక పోవడంతో నన్ను బయటకి పంపించి, పాస్టర్లు కమిటీ వేసుకున్నారని తెలిపారు. ఆ కమిటీలో తనను చీఫ్ అడ్వైజర్ గా ఎన్నుకున్నట్లు కమిటీ ప్రకటించిన తర్వాత తెలిసిందని, పేర్కొన్నారు. కమిటీ పేర్లను కరీంనగర్ కు పంపించిన అనంతరం పత్రిక ప్రకటన చేశారని జి జె ఐజాక్,తెలిపారు. తనకు తెలియకుండానే మంథని నుండి వచ్చిన కుమార్ అనే పాస్టర్ తో పాటు ఇతర పాస్టర్లను కలుపుకొని రవి వేసిన కమిటీకి నాకు ఎలాంటి సంబంధం లేదని జి జె ఐజాక్ తెలిపారు. ఇలా తనను మభ్యపెట్టి నాకు తెలియకుండానే కమిటీలో తన పేరును చేర్పించటువంటి అట్టి కమిటీని వెంటనే రద్దు పరచాలని జీజే ఐజేక్ కోరారు.

## పోగొట్టుకున్న సెల్‌ఫోన్ అప్పగించిన పోలీసులు

**ప్రజాపక్షం/కొత్తపల్లి:** నిర్మల్ జిల్లాకు చెందిన కె.పుష్పలత అనే మహిళ గతేడాది తన వివో ఫోన్‌ను నగునూర్‌లో పోగొట్టుకున్నారు. కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో ధరఖాస్తు ఇవ్వగా రూరల్ పోలీసు సిబ్బంది ఆ ఫోన్‌ను సిఈఐఆర్ టెక్నాలజీ ద్వారా పెగడపల్లిలో ఉందని కనుక్కుని, ట్రేస్ చేసి శుక్రవారం రూరల్ సిఐ ఎ.నిరంజన్ రెడ్డి ఫోన్‌ను బాధిత మహిళ పుష్పలతకు అప్పగించారు. ఈ ఫోన్‌ను ట్రేస్ చేయడంలో కృషి చేసిన కానిస్టేబుల్ విశ్వతేజను సిఐ ఎ.నిరంజన్‌రెడ్డి అభినందించారు.

## కొత్తగట్టులో విద్యుత్ అధికారుల పొలంబాట

**ప్రజాపక్షం/శంకరపట్నం:** మండల పరిధిలోని ఆముదాలపల్లి సెక్షన్ కొత్తగట్టు గ్రామంలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో అధికారులు శుక్రవారం పొలంబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్ఈ మేక రమేష్‌బాబు హాజరై మాట్లాడారు. విద్యుత్ సమస్యలు వచ్చినప్పుడు సొంతంగా మరమ్మత్తులు చేయవద్దని రైతులకు సూచించారు. రైతులు ప్రతి ఒక్కరూ అధికారికంగా కనెక్షన్ తీసుకుని విద్యుత్ వినియోగించుకోవాలని తెలిపారు. ఏమైనా లూజ్ లైన్లు, తక్కువ ఎత్తులో ఉన్న, ట్రాన్స్‌ఫార్మర్ గద్దెలు, లైన్లు ప్రమాదకరంగా ఉంటే తమ సిబ్బంది దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కరిస్తామని తెలిపారు. విద్యుత్ మోటార్లకు కెపాసిటర్లు పెట్టుకుంటేనే లాభదాయకమన్నారు. రైతుల సమస్యల పట్ల అధికారులు స్పందించకుంటే ఫ్రీ నెంబర్ 1912 నెంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలన్నారు. టెక్నికల్ డీఈ కె.ఉపేందర్, సెక్షన్ ఏఈ యస్.రఘు, లైన్ ఇన్స్‌పెక్టర్ కృష్ణ, విద్యుత్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

